

డెంగ్యూను నియంత్రించాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో డెంగ్యూ వ్యాధిని నియంత్రించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. ఎల్బీనగర్‌కి చెందిన డెంగ్యూ వ్యాధి గ్రస్తుని ఇంటిని క్షేత్రస్థాయిలో పర్యటించి బాలుని ఆరోగ్యాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఇంటింటి జ్వర సర్వే చేపట్టాలని, వ్యాధి నివారణ కార్య క్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత చర్యలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఇన్చార్జ్ ఏఎమ్ఓ మాడిశెట్టి శ్రీనివాస్, ఎస్ యూఓ విజయేంద్ర కుమార్, సూపర్వైజర్ సదానందం పాల్గొన్నారు.

భారీ కొండచిలువ పట్టివేత

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన గుండాల కుమారస్వామి పత్తి చేనులో బుధవారం భారీ కొండచిలువ ప్రత్యక్షం కావడంతో చేనులో పనిచేసే కూలీలు, స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. రోజు మాదిరిగానే చేను పనికి వెళ్లిన గుండాల సుమన్ పనిచేస్తుండగా ఒకేసారి కొండచిలువ కనపడడంతో చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వగా అక్కడికి ప్రజలు చేరుకొని భారీ కొండసిలువను చూశారు. మండల కేంద్రంలో పాములు పట్టే పిట్టల రమేష్ కు సమాచారం ఇవ్వగా భారీ కొండ సిలువను పట్టుకొని సంచిలో వేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. పోలీసులు అటవీశాఖ అధికారులకు సమాచారం తెలుపగా వచ్చి తీసుకెళ్తామని అన్నారు.

వాటర్‌ట్యాంకు పునరుద్ధరణ పనులు

నవతెలంగాణ ఎఫెక్ట్

కథనానికి స్పందించిన అధికారులు



నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని కొంకపాక లో నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంకు కు మరమ్మతులు చేపట్టాలని నవతెలం గాణ దినపత్రికలో మంగళవారం ప్రచురి తమైన కథనానికి అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యదర్శి కె సదానందం నవ తెలంగాణతో ఫోన్‌లో మాట్లాడారు. గ్రిడ్ అండ్ ఇంట్రా ఏ ఈ లు వచ్చారని, వాటర్ ట్యాంకును పరిశీలన చేసినట్లు తెలిపారు. ట్యాంక్ పరిది లోని గేట్ వాల్ ప్రాబ్లం ఉందని, పైప్ లైన్ లీకేజీల మరమ్మతులు చేపట్టినట్లు రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్య క్షులు అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని టీజేఎస్ కార్యాలయ ంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మి ఓటేసి గెలిపించారని, యేడాది దగ్గర పడుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఉద్యమకారులకు ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన 250 చదరపు గజాల ఇంటి స్థలం, పింఛన్, అమరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి హామీలను అమలు చేయక పోవడం బాధకరమన్నారు. వీటి అమలు కోసం త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తు న్నామని, సదస్సుకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, హరగోపాల్ పాల్గొంటా రని తెలిపారు. ఈ సమావేశంలో టీజేఎస్ జిల్లా నాయకులు గుంటి రామచందర్, బొనగాని రవీందర్, షేక్ జావెద్, మల్లేశం పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్ది కాయల రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి ఆర్డీవో కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దికాయల రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణ, తోట రమేష్, సంఘం మహేందర్,జన్ను శ్రీను, జేరిపోతుల ప్రభాకర్, కళ్యాణ రాముడు, మచ్చిక నర్సయ్య ,గౌడ్ భైరి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థి మహా గర్జన విజయవంతం చేయాలి

నవతెలంగాణ - పర్వతగిరి



వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 27 న హైదరాబాదులో ఇందిరా పార్కు వద్ద జరగబోయే విద్యార్థి మహా గర్జనను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంటు 8,225 కోట్లు విడుదల చేయాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 రాష్ట్రంలో అమలు చేసే ప్రక్రియను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మైథిలి, జ్యోతి, జ్యోత్స్న, తేజ, సంతోష్, అమీర్, నవీన్, సిద్దు, మణికంఠ పాల్గొన్నారు..

ఎమ్మెల్యేను కలిసిన నూతన డివిజన్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఇటీవల ఎన్నుకోబడిన కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులు బుధవారం కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఈర్ల రాజేందర్ ప్రధాన కార్యదర్శి పిట్ట నగేష్ తోపాటు కమిటీ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ కమిటీ యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్ మహిళ అధ్యక్షురాలు శైజాజి ప్రతినిధులు మారుపాటి ఏలేంద్ర, ల్యాగల బిక్షపతి, కొమ్ము వినయ్ పాల్గొన్నారు.

నర్సంపేట ఇన్‌చార్జి ఎంఈవోగా సారయ్య

నవతెలంగాణ -నర్సంపేట

నర్సంపేట ఇన్ జార్జి మండల విద్యాధికారిగా నర్సంపేట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కొర్ర సారయ్య బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ అర్ జెడీ ఉత్తర్వుల మేరకు బుధవారం ఎమ్మార్సీలో బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంఎస్ కోఆర్డినేటర్ భరత్,సీఆర్ పీ సునిల్, చంద్ర మౌళి, రవీందర్, మండల శాఖ మండల అధ్యక్షులు ఎస్కే సర్దార్, జిల్లా ఉపాధ్యక్షులు దార్ల రవీందర్, జిల్లా కార్యదర్శి కూనమల్ల కొమ్మాలు, నాగేశ్వర్, బుచ్చిరాములు, బోగోజు వెంకటేశ్వర్లు, గొర్రె రామస్వామి,మర్ద వెంకటేశ్వర్లు, పాలడుగుల రాజేందర్, శోభన్ కుమార్, రవి.మురళి అభినందనలు తెలిపారు.

చీడపీడల నివారణకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - పర్వతగిరి

చీడ పీడల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ సూచించారు.మండలంలోని జమాల్ పురం గ్రామం లో బుధవారం పలువురు రైతుల వరి, పత్తి పంట క్షేత్రాలను పరిశీలించారు.అనంతరం పంటల దిగుబడి కోసం సస్యరక్షణ చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి వి.రాజేష్, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

గురువారం సెప్టెంబర్ 26, 2024

గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ చర్యలు చేపట్టాలి

కలెక్టర్ డా సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి, డిసిపి రవీందర్ సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దులోని ఫారెస్ట్ భూముల్లో ఎక్కడైనా గంజాయి సాగు పై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు, ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులను, కాలేజీ మారుమూల ప్రాంతాలలో ఉన్న డిగ్రీ, ఇంటర్మీడి యట్ విద్యార్థులు ప్రవర్తన తీరులో అనుమానా స్పదంగా ఉన్నట్లు గాని, అనుమానాస్పద ఏరియా లలో వ్యక్తుల సంచరిస్తునట్లు గమనిస్తే టోల్ ఫ్రీ నంబర్ 8712661111కు ఫిర్యాదు చేయాలని అన్నారు. విద్యాసంస్థల లో ఉపాధ్యాయులు, విద్యార్థులు తాగుటకు అలవాటు పడితే కలిగే నష్టాలను వివరించి వారు సన్మార్గంలో నడిపించేలా చూడాలని సూచించారు. కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయించే అనుమా నస్పద ప్రాంతాలలో, రైల్వే స్టేషన్ , బస్టాండ్‌లలో పటిష్ట నిఘా ఉంచి తరచూ పెట్రోలింగ్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మట్టెవాడ సిఐ గోపి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - పర్వతగిరి



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి సూచించారు. మండలంలోని కల్లె డలో బుధవారం స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ నివారణ అందరి భాధ్యతగా తీసుకుని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిపిఓ రామ్‌రెడ్డి, డీఆర్‌డీఓ కౌసల్యదేవి ప్రత్యేక అధికారి నీరజతో కలిసి గ్రామంలోని పటము ద్వారా అపరిశుభ్ర ప్రదేశాలను గుర్తించారు. తడి చెత్త -పొడి చెత్త సేకరణ విధానాలను మ్యాప్ ద్వారా వివరించారు. ప్రజలను మోటివేషన్ చే యుటకు సెల్ఫీ పాయింట్ సందర్శించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చుటకు సంతకాల సేకరణలో సంతకం చేశారు. తదుపరి గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. స్వచ్ఛతపై వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రదానం చేశారు. గ్రామసభలో మహిళా సంఘం సభ్యులు, ప్రజలకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

వాటర్ మెన్ పాత్ర ఎంతో కీలకం

మండలం లోని ఆయా గ్రామాల్లో మంచి నీటిని సకాలంలో, సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందించడంలో వాటర్మెన్ పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యా లయంలో బుధవారం మండలంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాటాడారు. వాటర్‌మెన్‌కు అన్ని విషయాలపై అవగాహన ఉండాలని అన్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతుల్లో వారికి యంత్రాలు, మోటార్లు, వాటిని ఎలా ఉపయోగించాలి? ఏదైనా సమస్య వస్తే ఎలా పరిష్కరించాలనే వాటిపై శిక్షణ ఇస్తారని తెలిపారు. వీటిని వాటర్మెన్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ, డీపీఓ రామిరెడ్డి, జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సురేష్, ఎంపిడిఓ శంకర్, తహసీల్దార్ వెంకటస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఏపీఎం కృష్ణమూర్తి ఉన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో మరమ్మతులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



నాణ్యతా ప్రమాణాలతో మరమ్మతులు చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. బుధవారం హన్మ కొండలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్‌లో విద్యుత్‌శాఖతోపాటు, ప్రైవేటు ఎస్పీఎం షెడ్ల నిర్వాహకులు, సిబ్బందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాన్ని తోషిబా కంపెనీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి జిల్లాలో విద్యుత్ శాఖ, ప్రైవేటు ఎస్పీఎం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాకు మోడల్ ఎస్పీఎం షెడ్‌ను కూడా నెలకొల్పుతామన్నారు. అన్ని శాఖా పరమైన ఎస్పీఎం షెడ్‌లను ఆధునికీకరిస్తామన్నారు. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, శిక్షణా కార్యక్రమాలు ఈనెల 29 వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డైరెక్టర్(ప్రాజెక్టులు) టి సదర్‌లాల్, ఇన్‌ఛార్జి ఆపరేషన్ డైరెక్టర్ టి మధుసూదన్, సీజీఎంలు కెఎన్ గుట్ట, జీఎం అన్నపూర్ణ,ఎస్ఇ కె.వెంకటరమణ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు బరుపట్ల మహేష్ అధ్యక్షతన నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి టీ ఉప్పలయ్య వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను ప్రకాష్, సీఐటీయూ నాయకులు సింగారపు బాబు పాల్గొని మాట్లాడారు. చాలాకాలంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. పీహెచ్ ఇతర వర్కర్లను శానిటేషన్ పనిలో కాకుండా ఇతర పనులకు డ్రైవర్లుగా ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లకు బిల్ కలెక్టర్ ల వద్ద, ఆఫీసర్ల ఇండ్లలో, ప్రజాప్రతినిధుల ఇళ్లలో పనిచేయడం వలన శానిటేషన్ పనులు రోజువారిగా పూర్తి కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిం చాలని, మేడారం జాతర, ఖమ్మం వరదల్లో పనిచేసిన మున్సిపల్ కార్మికుల కు వేతనాలు వెంటనే ఇవ్వాలన్నారు. మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులతో రీప్లేస్ చేయాలని కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలన్నారు..

హింస లేని సమాజాన్ని స్థాపించాలి

నవతెలంగాణ - గీసుగొండ

మహిళల పట్ల జరుగుతున్న అకత్యాలకు వ్యతిరేకంగా ప్రజలందరు కృషి చేసి హింస లేని సమాజాన్ని స్థాపించాలని జిల్లా ట్రైనీ మెనేజర్ కూసం రాజమౌళి అ న్నారు. సర్వోదయ యూత్ అర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామం గం గదేవిపల్లిలో సంగెం మండల మహిళా సహాయక కమిటీలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వోదయ సంస్థ ద్వారా మహిళలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని అందరు వినియోగించుకోవాలని కోరారు. మహిళల కోసం అనేక చట్టాలు వున్నాయని వాటిపై అవగాహన కల్గి వుండాలని తెలిపారు. మహిళలు అన్నిరంగాల్లో రానిస్తున్నపటికి వారి పై జరిగే హింసలు నిర్భయంగా చెప్పుకునే స్థాయి రావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ ప్రాజెక్టు మేనేజర్ కవి రాజు,సర్వోదయ కోఆర్డినేటర్ ఇందిర,సభ్యులు అక్తర్,వనిత, మాజీ సర్పంచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాగ్దేవి యువజన కళా సంస్థ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన శ్రీ వాగ్దేవి యువజన కళా సంస్థ నూతన కమిటీ ఎన్నిక గౌరవ అధ్యక్షులు సామల వీరన్న, బొద్దుల సాంబమూర్తి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రఘుశాల ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా ఉడుత నవీన్, కోశాధికారిగా చింత వెంకన్న, సహా కార్యద ర్శులుగా, గాజుల ప్రభాకర్, కొండలే సతీష్, ఉపాధ్యక్షులుగా కొండ్లె శ్రావణ్, ఉడుత స్వామి, సహాయకోశాధికారిగా ఉడుత కోటి, కమిటీ ముఖ్య సలహా దారులుగా పోడిశెట్టి పైడిరాజు, ఉడుత భాస్కర్, రమేష్, శంకర్ కమిటీ సభ్యులుగా ఈశ్వరచంద్ర, రంజిత్, రాజేష్, వినయ్, విష్ణు, సాగర్ తదితరుని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అవకాశం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు సంస్థను ముందుకు పోయే దిశగా తప్పకుండా ప్రయత్నం చేస్తామని అన్నారు.

అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించాలి

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమణారావు

నవతెలంగాణ - పర్వతగిరి

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడంతోపాటు విద్యాభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించాలని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు పి రమణారావు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం వర్ధన్నపేట కాంప్లెక్స్ పరిధిలోని డిసీ తండా ప్రాథమికోన్నత పాఠశాల, భవానికుంట తండాలోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పాఠశాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాం లు, నోట్ పుస్తకాలు అందించారు. ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణ రికార్డులను ఎప్పటికప్పుడు ఉన్నతకరిస్తూ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ సక్రమంగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల దాతృత్వం

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థి చిలపాక వినయ్ కుమార్ రచించిన బతుకమ్మ పాట వీడియో చిత్రీకరణ కోసం ఉప్పరపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులంతా కలిసి ప్రోత్సాహకంగా రూ.5వేల100, బదిలీ పై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయురాలు మమత రూ.5 వేలు పాటను రచించిన వినయ్ కి వీడియో చిత్రీకరించడానికి నగదును అందించారు.అనంతరం రచయితగా మునుముందు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం.జయ, బదిలీ పై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, మొగిలి, సుందర్, సతీష్ కుమార్, వీరగోని స్వప్న, రమాదేవి, చింతకింది ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి రూ.1.53 కోట్లు విడుదల

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి రూ.1.53 కోట్లు విడుదల చేసినట్లు 'కుడా' ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి తెలిపారు. బుధవారం ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పరిపాలన అనుమతుల పత్రాన్ని హైద్రా బాద్ సెక్రటేరియెట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు 'కుడా' ఛైర్మెన్ అందచేశారు. ఎల్కతుర్తి జంక్షన్ వయా వరంగల్, సిద్దిపేట రహదారి కరీంనగర్‌ని అనుసంధానం చేయడంలో ప్రధానమైందని మంత్రి పొన్నం ప్రభాకర్, 'కుడా' ఛైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఎల్కతుర్తి జంక్షన్‌ను నాలుగు లైన్‌ల రహదారిగా మార్చడం కోసం పనులు పారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ కోసం హన్మకొండ జిల్లా కలెక్టర్, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) వైస్‌ఛైర్మెన్‌ని పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశించారు. సదరు ప్రాథమిక అంచనాల ఆధారంగా కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ (కుడా) తాజాగా రూ.1.53 కోట్లు ఎల్కతుర్తి ట్రాఫిక్ జంక్షన్ అభివృద్ధి కోసం విడుదల చేశారు.

వయోవృద్ధులను ప్రేమగా ఆదరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



ప్రపంచ వయోవృద్ధుల దినోత్స వం సందర్భంగా బుధవారం కలెక్టరే ట్‌లో వయోవృద్ధుల దినోత్స వ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించిన కుటుంబ సభ్యులపై చట్టపరంగా చర్యలు ఉంటాయని, ప్రపంచ వయోవృద్ధుల వారోత్స వాలను శనివారం నుంచి వారం రోజుల పాటు జిల్లాలో నిర్వహిస్తామన్నారు. 26న సాంస్కృతిక కార్యక్రమాలు, 27న జిల్లా అధికారు లకు సీనియర్ సిటీజన్ యాక్ట్ 2007పైన అవగాహన, 28న జిల్లాలోని సర్పంచ్‌లకు వయో వృద్ధుల చట్టంపై అవగాహన, 29న 'అవ్వతాతమ్మల రోజు', ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు, 30న అంగన్ వాడి కేంద్రాలలో, పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహిస్తామన్నారు. కార్యక్రమ విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డీసీపీ రవీందర్,వైద్యాధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లిం పులు జరుపుతామని బల్దియా కమి షనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. బుధవారం బల్దియా పరిధిలోని 28వ డివిజన్ హంటర్ రోడ్డు ప్రాంతం 100 ఫీట్ రోడ్ వద్ద నిర్మించిన సిసి రోడ్డు తో పాటు సాయి నగర్ ప్రాంతం లో నిర్మించిన డ్రైనేజీని కమిషనర్ కొలత లు వేసి పరిశీలించి నిర్మిత ప్రమాణాలు పాటించడం పట్ల సంతప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డిఈ రాజ్‌కుమార్,రంగారావు,మూరి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన దసరా ఉత్సవ కమిటీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

జిల్లా కలెక్టర్ సత్య శారదను బుధవారం కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు కలిసి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయా లని కోరారు. ఉర్సు రంగలీల మైదానంలో జరిగే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగపురి సంజయ్ బాబు, మేడిది మధుసూదన్ కోశాధికారి మండా వెంకన్న గౌడ్ ప్రతినిధులు వేలిది శివమూర్తి, రాంప్రసాద్, రంజిత్ గౌడ్, సందీప్, వెంకటేశ్వర్లు, వాసు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏబీ వర్ధన్ శతజయంతి వేడుకలు

నవతెలంగాణ కాశిబుగ్గ

ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు ఏబి బర్ధన్ శత జయంతి వేడుక లను బుధవారం శివనగర్ లోని తమ్మెర భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం వర్ధన్ ఏఐఎస్ఎఫ్ లో చేరి అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులైన చంద్ర రాజేశ్వరరావు ఇంద్రజిత్ గుప్త లాంటి మహనీయులతో కలిసి పనిచేసిన బార్ధన్ ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అసంఘటిత సంఘటిత రంగ కార్మికుల కోసం పలు ఉద్యమాలు చేశారని, సమాజం కోసం చివరి వరకు పోరాడారన్నారు. కార్యక్రమంలో నాయకులు గన్నారపు రమేష్, గుండె బద్రి, ల్యాదల్ల శరత్, ఎండి యాకూబ్, వెంకటాద్రి, రాజు, శంకర్, రాజేష్, శ్వేత, వీరస్వామి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత

నవతెలంగాణ - చెన్నారావుపేట



మండలంలోని కోనాపురం ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ వ్యాపారవేత్త నలబాల రవికుమార్ ఆర్ఓ ప్యూరిఫైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం కోసం ప్యూరిఫైర్ అందజేశానన్నారు. మాట్లాడుతూ ప్యూరిఫైర్ వాటం తాగడం వలన అనేక జబ్బులు దూరం అవుతాయన్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఈదునూరి రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షులుగా ఎన్నికైన పూజారి సురేందర్ గౌడ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం పాపమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీరగంటి ఆంజనేయులు, పరిపాటి సుధాకర్ రెడ్డి, మంచాల రమేష్, రవీందర్, అజాం, సుభాష్, సుష్మ, అశోక్, రవి, భాస్కర్, రాజేష్, సిఆర్పీలు సంపత్ పాల్గొన్నారు.

ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాల దోపిడీని అరికట్టాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నర్సంపేట



ప్రయివేటు ఆసుపత్రి యాజమాన్యాల దోపిడీని అరికట్టాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమా వేశంలో శ్రీధర్ మాట్లాడుతూ ప్రయివేటు ఆసుపత్రిల యాజమాన్యాలు ని బంధనలను తుంగలో తొక్కి నిర్వహిస్తున్నారన్నారు. కనీస నిబంధనలు పాటిం చకుండా స్కానింగ్, వివిధ వైద్య పరీక్షలు అంటూ అడ్మిట్ పేరిట రోగుల వద్ద అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజుల వివరాలు బోర్డుపై పేర్కొనడం లేదన్నారు. పలు ప్రయివేటు ఆసుపత్రులలో పీఆర్‌వోలను ఆర్ఎం పీల వద్దకు పంపించి కమీషన్ ఇస్తామంటూ ఆశజూపి రోగులను చేర్చు కొంటూ అధిక బిల్లులు వేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇలా అనేక రకాలుగా రోగులను ఒత్తిడి చేస్తున్నారని, లేదంటే వైద్యం చేయమని కొర్రీలు పెడుతున్నారన్నారు. అయినా వైద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరి స్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబం ధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న ప్రయివేటు ఆసుపత్రుల అనుమతులు రద్దు చేసి వైద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, నాయకులు కలకోట అనిల్, జగన్నాధం, కార్తీక్, రాజేష్, నరేష్, మల్లయ్య, నర్సింహారాములు పాల్గొన్నారు.

బల్దియా ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ వరంగల్

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు బల్దియా ఇండోర్ స్టేడియంలో వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నారు. జీ డబ్ల్యు ఎం.సి లో పారిశుధ్య సేవలు నిర్వహిస్తున్న సిబ్బంది వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజేష్ నేడొక ప్రకటనలో తెలిపారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

ఉత్తమ విచారణ అధికారిగా హెచ్‌సీ వెంకట్రాంనాయక్

డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరణ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట పోలీస్‌స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న భూక్య వెంకట్రాంనాయక్ రాష్ట్రస్థాయిలో బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో ఐదుగురిని ఉత్తమ విచారణ అధికారులుగా ఎంపిక చేయగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని శాయంపేట పీఎస్‌లో హెచ్‌సీగా విధులు నిర్వర్తిస్తున్న వెంకట్రాంనాయక్ బాధితుల నుండి మర్యాదపూర్వకంగా ఫిర్యాదు తీసుకోవడం, బాధితుల కష్టాలు విని సమస్యలను సరైన సమయంలో పరిష్కరించడం, థర్డ్ పార్టీ కి సమాచారం అందించడంలో అతను చేస్తున్న సేవలను గుర్తించి బెస్ట్ ఎంక్వైరీ ఆఫీసర్ గా ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో డీజీపీ డాక్టర్ జితేందర్, అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ చేతుల మీదుగా బెస్ట్ ఎంక్వయిరీ ఆఫీసర్ గా ప్రశంసా పత్రాన్ని వెంకట్రామ్ నాయక్ అందుకున్నారు. ఆయన సేవలకు అవార్డు అందుకోవడంతో పరకాల ఏసిపి కిషోర్ కుమార్, సీఐ పి.రంజిత్‌రావు, ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్, తోటి సిబ్బంది అభినందించారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ కేసుల నుండి విముక్తి పొందాలని సీఐ ఆర్.సంతోష్‌కుమార్ కోరారు. ఈ బుధవారం ఆయన మాట్లాడుతూ పరకాలలో ఈ నెల 28 శనివారం నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న 'జాతీయ లోక్ అదాలత్'లో రాజీ చేసుకుని ముగించు కోవచ్చునని ఈ అవకాశాన్ని కేసు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీఐ కోరారు. ఇందుకు ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ ఆధార్‌కార్డు తీసుకుని పరకాల కోర్టు, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8712685225, 8712584501 నెంబర్లలో సంప్రదించాలని అన్నారు.

27న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న ములుగురోడ్‌లోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, వరంగల్, హనుమకొండ లోని అపోలో ఫార్మసీ కేంద్రాల్లో ఫార్మసిస్ట్/ అసిస్టెంట్/అప్రెంటిషిప్ పనిచేసేందుకు 50 ఖాళీలకు ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 18-35 ఏళ్లలోపు డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, టెన్త్, ఇంటర్, ఏదైనా డిగ్రీ పాసైన అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన యువతీ యువకులు వారి సర్టిఫికేట్‌ల జిరాక్స్‌లతో ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు. పూర్తి విరాలకు 78933 94393 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని ఆయన సూచించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



నవతెలంగాణ-శాయంపేట

ప్రతిరోజు తీసుకునే ఆహారంలో పాలు, కోడిగుడ్లు, పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలని, పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా జీవిస్తారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని 6వ అంగన్వాడి కేంద్రంలో బుధవారం సూపర్‌వైజ్డ్ సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాంపై అవగాహన స మావేశం జరగగా ముఖ్యఅతిథిగా డాక్టర్ సాయికృష్ణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీతరెడ్డి, ఏఎన్‌ఎం శ్రావణి, టీచర్లు రత్నమాల, జ్యోత్స్న, శ్వేత,రమ, పుష్ప, అరుణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పౌష్టికాహారం తోనే పిల్లలకు ఆరోగ్యం అని ఆత్మకూరు మండల వైద్యాధికారి స్పందన అన్నారు. పోషణ అభియాన్, పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్, వైద్యశాఖలు సంయుక్తంగా బుధవారం గుడెప్పహడ్‌లోని అంగన్వాడి సెంటర్లో మం డల వైద్యాధికారి డాక్టర్ స్పందన, డాక్టర్ నర్సింగరావులు 35 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శ్రీలత, ఉమాదేవి అంగన్వాడీ టీచర్లు సునీత, ఉమాదేవి, రాజేశ్వరి ,చంద్రకళ ఆశ సంధ్య ,విజయ పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలోని సబ్ సెంటర్లో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.శ్రీదేవి ఆధ్వర్యంలో పర్యవేక్షణతో కూడిన అనుబంధ ఆహార కార్యక్రమంలో సామ్, మామ్ పిల్లలకు, తక్కువ బరువున్న పిల్లలకు పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.జ్యోతి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఒ రాజ్‌కుమార్, ఏఎన్ ఎం గ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ ఎన్.అనిత, సంపూర్ణ, కళావతి, వినోద, ఆశ వర్కర్లు శారద, సునీత, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

దామెర : జాతీయ పోషణ మాసాన్ని పురస్కరించుకొని దామెర మండలంలోని లాదెళ్లలో పౌష్టికఆహార అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దామెర ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ మంజుల, దామెర ఎస్సై కొంక అశోక్ హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారికత కో-ఆర్డినేటర్ కళ్యాణి, డాక్టర్ శాంతి, పిహెచ్‌ఎన్ లీల, స్వర్ణలత, మానస, అంగన్వాడీ టీచర్స్ ,ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

ఇంచార్జీ ఎంఈఓగా సత్యనారాయణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహా రెడ్డి ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల నూతన మండల విద్యాధికారి ఇన్చార్జీగా మండల విద్యాశాఖ అధికారిగా సత్యనారాయణ నియమితులయ్యారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వచ్ఛతాహి సేవా



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్చతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారిచే వాలీబాల్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజేష్ కుమార్, ఎంపీఓ రంగాచారి, ఏపీవో శారద, కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలతోనే విజ్ఞానం



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నప్పుడే విజ్ఞానం లభిస్తుందని కాంప్లెక్స్ హెచ్‌ఎం మాలోతు సారయ్య అన్నారు. మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశం బుధవారం జరగగా పెద్దకోడెపాక, పత్తిపాక పాఠశాలలనుండి 22 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ, ఎఫ్ఎల్ఎన్ అమలు తీరుపై చర్చ, ఎన్ఏఎస్ మాక్‌టెస్ట్‌పై చర్చ, తరగతి, విషయాల వారి అభ్యాసన ఫలితాలపై చర్చ, మాదిరి పాఠ్యాంశ బోధన, బోధనోపకరణాల ఉపయోగం, చదివే సామర్థ్యం పెంపొందించే ప్రక్రియలో లైబ్రరీ పాత్ర పై చర్చలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో సహాయ కాంప్లెక్స్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, సిఆర్పి వంశీ, ఆర్పీలు శ్రీధర్, రఘు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన చిట్యాల అరవింద్ (19) తన ఇంటి దగ్గర బట్టలు ఇస్త్రీ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. తన తండ్రి చిట్యాల లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

నేడు వీరనారి ఐలమ్మ జయంతి

నవతెలంగాణ-సుబేదారి

నేడు గురువారం ఉదయం10గంటలకు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి శాయంపేట జంక్షన్, హంటర్ రోడ్, హనుమకొండ లో గల వీరనారి ఐలమ్మ విగ్రహం వద్ద నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కులాసంఘాల నాయకులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పాలతో నివాళులర్పించి కార్యక్రమం విజయవంతం చేయగలని కోరారు.

భూపాల్‌రాజ్‌కు డాక్టర్ ఎన్ఇ బోర్లాగ్ అవార్డు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎస్ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ భూపాల్ రాజ్ కు డాక్టర్ ఎన్ఇ బోర్లాగ్ అవార్డు లభించింది. పంటల సుస్థిరత,దిగుబడులకు సమతుల పోషకాల ఆవశ్యకతపైన జరిపిన వివిధ పరిశోధనలకు ప్రపంచ ప్రముఖ శాస్త్రవేత్తగా పేరున్న డాక్టర్ ఎన్ఇ బోర్లాగ్ అవార్డు భూపాల్‌రాజ్‌కు లభించింది. భారత వ్యవసాయ మండలి సహకారంతో జరిపిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ఈ అవార్డు స్వీకరించారు. భూపాల్ రాజ్‌ను ఎస్ఆర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ దీపక్‌గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చన రెడ్డి,యూనివర్సిటీ అధ్యాపకులు అభినందించారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



- అంబేద్కర్ విగ్రహం ముందు లేబర్‌కోడ్‌ల ప్రతులు దగ్ధం
- జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లకు నిరసనగా బుధవారం సీఐటీయూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే ను నిర్వహించారు. బ్లాక్ డేలో భాగంగా హనుమకొండ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నాలుగు కార్మిక కోడ్‌ల ప్రతులను దగ్ధం చేశారు. కార్మిక కోడు లను రద్దు చేయాలని, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు విడనాడి పాత కార్మికచట్టాలను పునరుద్ధరించాలి కార్మికుల ఐక్యత అంటూ ని నాదాలు చేశారు. ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వం 2019లో వేతనాల కోడ్2020లో ఐఆర్ కోడ్, ఓఎస్‌హెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్‌కోడ్‌లను పార్లమెంట్‌లో ఆమోదించదని వాటిని వెంటనే రద్దుచేసి అంతకు ముందు ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి బీజేపీ ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని అన్నారు. వాటివల్ల కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టంవాటిల్లిందని పార్లమెంటులో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ముకాసిందని, గత నాలుగేళ్లుగా ఈ లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బీజేపీ ప్రభుత్వం లెక్కచేయలేదని విమర్శించారు.

నాలుగు లేబర్ కోడుల కార్మికుల చట్టపరమైన కనీస హక్కులను హరిస్తున్నదని వీటివల్ల ప్రభుత్వంగా కార్మికులు,ట్రేడ్ యూనియన్లు హక్కులు కోల్పోతాయని జీతాలపెంపుదల కోసం కార్మికులకున్న బేరసారాల హక్కును కోల్పోయే ప్రమాదం ఉన్నదని, కొత్త ట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియపై తీవ్ర ఆంక్షలు విధించబడతాయని, ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి రిజిస్ట్రార్‌లకు విస్తృత అధికారాలు కల్పించబడ్డాయని కేంద్ర, రాష్ట్రకార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ప్రస్తుత ధ్రువీకరణ వ్యవస్థ తొలగించబడి ట్రేడ్ యూనియన్ నమోదును నిర్వహించడం చాలాకష్టం అవుతుందన్నారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాటాడుతూ 300 కం టే తక్కువకార్మికులు పనిచేసే పరిశ్రమలకు స్టాండింగ్ ఆర్డర్స్‌వర్తించవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య, జిల్లాఆఫీస్ బేరర్స్ వుల్ల అశోక్ బొల్లారపు సంపత్, రజిత, నాయకులు ఆలకుంట యాకయ్య, ఆలకుంట మల్లయ్య, మంద మల్లేశం కారు ఉపేందర్, సంపత్,వెంకట్, డి.భానునాయక్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు, సమితి సభ్యులు గుంటి రాజేందర్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

చెప్పులుకుట్టే చర్మకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-నయీంనగర్

జీవనోపాధి కోసం అనేక విధాలుగా కష్టప డుతున్న చర్మకారులను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. బుధవారం చర్మకారుల సంఘం సమావేశం జిల్లా ఆఫీస్ రాంనగర్‌లో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనమంద సంపత్ మాట్లాడుతూ బతుకుతెరువు కోసం ఫుట్‌పాత్‌లపై చెప్పులు కుట్టుకొని బ్రతికే చర్మకారులను ప్రభుత్వం అండగా ఉండాలని, వారు కుట్టేఅడ్డాలలో వారికి షెడ్స్ నిర్మించి ఇవ్వాలని, మెప్మా ద్వారా ఈ నగరంలోని చర్మకారులకు రుణాలు అందించాలని, చర్మకారుల కుటుంబాలకు ఉచిత వైద్యం, వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. చెప్పులు కుట్టి కటిక దారిద్రంతో చాలీచాలని జీవితాలు గడుపుతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించి అన్నిరంగాల్లో వారికి రాయితీలు కల్పించాలని, చర్మకారులకు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.

వరంగల్ నగరంలోని దేశాయిపేటలో తోళ్ల పరిశ్రమ ఎత్తివేసే ముందు చర్మకారులందరికీ టెక్స్‌టైల్స్ పార్కులో ఉపాధి కల్పిస్తామన్న ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.బతుకుతెరువు కోసం అనేక విధాలుగా కష్టపడుతున్న చర్మకారులను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని లేనిపక్షంలో కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ జిల్లాలోని చర్మకారులందరినీ ఐక్యం చేసి వారి సమస్యల సాధన కొరకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సారంగపాణి, చర్మకారుల సంఘం నాయకులు గుర్రం రాజు, లక్ష్మణ్, జేరుపోతుల ఓదెలు, కంజర్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ వాహనాల మరమ్మతు షెడ్ పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని బాలసముద్రంలో ఉన్న మున్సిపాలిటీ వాహన మరమత్తుల, ట్రాన్స్‌ఫర్ షెడ్‌లనువరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణిలు బుధవారం పరిశీలించారు. మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలోని అంశాలను క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే నాయిని మరమ్మత్తుల కోసం ఆగిఉన్న వాహనాలను పరిశీలించారు. చిన్నవాహనాల ద్వారా సేకరించిన చెత్తను షెడ్ నుంచి భారీ వాహనాలకు తరలించే క్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలకి ఇబ్బంది కలుగుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. మరమ్మత్తుల కోసం ఉండే వాహనాలకు వీలైనంత త్వరగా మరమ్మతులు జరిపి డివిజన్‌లలో విధులకు పంపించాలని కార్మికులకు తెలిపారు.

సరైనరోడ్డు లేకపోవడంతో భారీ వాహనాలు ఆలస్యంగా వెళ్లడం పట్ల ట్రాన్స్‌ఫర్‌స్టేషన్‌లో సీసీ రోడ్డు నిర్మాణం ప్రతి పాదనలో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డంపుయార్డ్ వెళ్లే మార్గంలో బాలసముద్రం పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందని ప్రత్యామ్నాయ మార్గం కూడా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. గత కొద్దీ రోజులుగా మరమ్మత్తుల్లో ఉన్న పోతననగర్ ట్రాన్ఫర్మర్ స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.

విధులకు హాజరుకాని డ్రైవర్, కార్మికులపై అధికారులు తగుచర్యలు తీసుకోవాలని నాయిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి : డాక్టర్ అనితారెడ్డి



నవతెలంగాణ-నయీంనగర్

పిల్లలపై గురువుల బాధ్యతే కాకుండా తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని డాక్టర్ కరుకాల అనితా రెడ్డి అన్నారు . వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్ స్కూ ల్ , శ్రీనగర్ కాలనీ లో బుధవారం చైర్మన్ వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగిన గుడ్‌టచ్ ,బ్యాట్‌టచ్ కార్యక్రమంలో పాల్గొన్న అనురాగ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ కరుకాల అనితారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల విద్యార్థి దశ నుండి పూర్తిస్థాయి బాధ్యతను తీసుకొని, పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే విషయాలను చెప్పడం వల్ల, వారు ఎలాంటి స్పర్శను అంగీకరించాలి, ఎవరిని దగ్గరగా రానివ్వాలి, ఎవరూ ఎక్కడ తాకకూడదో తెలుసుకుంటారు. దీంతో పిల్లలపై లైంగిక వేధింపులు, కిడ్నాప్‌లు, బాల్యవివాహాలు వంటి దారుణాలు జరగకుండా ఉంటాయి. అలానే నేటి సమాజంలో ఏవిధంగా జీవించాలి అనే విషయాన్ని పూర్తిస్థాయిలో తెలియజేయాలని సూచించారు. పాఠశాలల్లో గురువులు పాఠాలను నేర్పిస్తే, తల్లిదండ్రులు తమ పిల్లలకు జీవిత సత్యాలని వివరించాలని కోరారు. నేటి సమకాలిన ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు కుటుంబ విషయాల్లో, ఉద్యోగ విషయాలలో బిజీగా ఉన్నటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో తమ పిల్లలకి జీవిత సత్యాలను తెలియజేస్తూ సన్మార్గంలో ప్రయాణించేటట్లు చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యం పాల్గొన్నారు

దేశ రాజకీయాల్లో ఏబీ బర్ధన్ దిక్సూచి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బహుముఖ ప్రజ్ఞాశాలి రాజకీయ నిర్దేశకుడు సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్వాతంత్ర సమరయోధుడు ఏబి భర్ధన్ ఆశయ సిద్ధికోసం ఉద్యమిద్దాం సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతిలు పిలుపునిచ్చారు. బుధవారం 100 ఏళ్ల జయంతి ఉత్సవాలు సీపీఐ హన్మకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థుల సమస్యలపై ప్రజ సమస్యలపై, భూ సంస్కరణ అమలు చేయాలని నినదించిన మహానేత ఏబీబర్ధన్ అన్నారు. కులమతాలకతీతంగా మతోన్మాదనికి వ్యతిరేకంగా ప్రజలు శాంతితో జీవించాలని దేశవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహించి తన జీవితం ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన మహనీయులు వామపక్ష మేధావి బర్ధన్ అని కొనియాడారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మతోన్మాద నికి వ్యతిరేకంగాప్రజాస్వామ్య పరిరక్షణ కు ఉద్యమించడమే బర్ధన్ కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదిరి శ్రీనివాస్, , ఎష బోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాలోత్ శంకర్, రాజేందర్, అశోక్, పూర్ణచందర్, శివ పాల్గొన్నారు.



ఏబీబర్ధన్ ఆశయాలను కొనసాగించాలి

భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకులు కామ్రేడ్ ఏబీ బర్ధన్ ఆశయాలను కొనసాగించాలని సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్ అన్నారు. కామ్రేడ్ ఎబి బర్ధన్ శత జయంతి సందర్భంగా బుధవారం హనుమాన్‌నగర్‌లోని ఎల్. వెంకట్రామయ్య నగర్ లో బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన సదానందం, దావ వీరయ్య, ఎ.శ్రీలత, ప్రభాకర్, రాజేష్, లలిత, రజిత, రమ,ఆసియా, రమేష్, సతీష్, అజయ్, రాజు, జి.రాజు, బగవాన్ పాల్గొన్నారు.

చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలి

- ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



నవతెలంగాణ-పరకాల

విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను సాధిస్తారని ఎంపీడీవో పెద్దిఆంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యం చేరేవరకు నిరంతర విద్యతోపాటు ఆట,పాటల్లో రాణించాలన్నారు. విద్యార్థులు ఆట పాటల పోటీల్లో గెలవడం కాదని అందులో పాల్గొనడం ముఖ్యం అన్నారు. మండల స్థాయి ఆటల పోటీల్లో గెలిచినవారు జిల్లా, రాష్ట్రస్థాయిలో సైతం రాణించాలన్నారు. విద్యార్థుల నైపుణ్యతను బట్టి సంబంధిత ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు క్రీడల్లో రాణించేలా క్రీడా సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్, సాంబయ్య, ఎస్సై రమేష్, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల అధ్యక్షునిగా సురేందర్



నవతెలంగాణ-ధర్మసాగర్

పాల ఉత్పత్తిదారుల మండల అధ్యక్షునిగా మెట్టు సురేందర్ ఏకగ్రీవంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సొల్లేటి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని విజయడైరీ వారి బల్క్‌మిల్క్‌చిల్ల్ యూనిట్ ధర్మసాగర్ పాల ఉత్పత్తిదారుల అధ్యక్షుల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధర్మసాగర్ విజయపాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. భావితరాలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు నాణ్యతలోపాలు లేకుండా పాల ఉత్పత్తిని చేసేందుకు కషి చేయాలన్నారు. నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదిగేందుకు మనంచేస్తున్న అభివృద్ధికి, సరియైన న్యాయం చేసే విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం వివిధ గ్రామాల పాలఉత్పత్తిదారుల సమక్షంలో నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా మెట్టు సురేందర్‌ను, ఉపాధ్యక్షుడిగా బొల్లం రాజును ఎన్నుకోవడం జరిగిందన్నారు.

ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ డే వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం 2024 హనుమ కొండలోని వాగ్దేవి విద్యాసంస్థల కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంజీఎం హాస్పిటల్ డిసిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ కే.మురళి, డాక్టర్ ఎస్.సనత్ రోషన్, నార్ల వేణు, ఫార్మసిస్ట్‌లు బిక్షపతి, సాయినిఖిత హాజరై మాట్లాడుతూ డ్రగ్ డిస్కవరీ, క్లినికల్ ఫార్మసీ, డిస్పెన్సింగ్ ఫార్మసీ, ఇండస్ట్రియల్ ఫార్మసీ, హాస్పిటల్ ఫార్మసీ మొదలగు ఫార్మా విభాగాలలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ప్రాధాన్యత వెలకట్ట లేనిదని, విద్యార్థులందరూవిద్యార్థి దశ నుండే ఫార్మసీ రంగంలో అనిర్వచనీ యమైన సేవలను అందిస్తూ ఫార్మసీ రీసెర్చ్ కొరకు శ్రమిస్తూ ఫార్మసీ రంగాల్లో నీ మెళకువలను సబ్ ప్రమాణంగా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నందుకు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ సిహెచ్, దేవేందర్ రెడ్డి,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.వాహినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శ్రవణ్ కుమార్, బిఎస్. శరవణభవ, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.కుమారస్వామి, డాక్టర్ సిహెచ్. మహేష్, డాక్టర్ పి.గిరిజ, డాక్టర్ ఎస్.పావని, టి.రజని, డాక్టర్ వి.స్నేహప్రియ, డాక్టర్ సఫియానసీర్, డాక్టర్ జి.లావణ్య, డాక్టర్ టి.వర్షమధుసూదన్, అధ్యాపకులు, ఫార్మా డీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 29 నుండి కిట్స్‌లో క్రీడోత్సవాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ కిట్స్ కళాశాలలో సెప్టెంబర్ 29 నుండి 30 వరకు రెండు రోజులు ఇంటర్-కాలేజియేట్ టోర్నమెంట్ మెన్ (ఫేజ్-1) పేరుతో పురుషుల టోర్నమెంట్‌ను ఓపెన్ డయిస్, ప్లే ఫీల్డ్స్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక రెడ్డి తెలిపారు.వరంగల్ కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేస్తారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మొత్తం ఆరు రకాల గేమ్ లు వరుసగా షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, టేబుల్ టెన్నిస్, చెస్, వ్యాలీ బాల్ మరియు ఫుట్ బాల్ నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కెయు వరంగల్ స్పోర్ట్స్ బోర్డ్, సెక్రటరీ,ప్రొ. వెంకయ్య,వరంగల్ కిట్స్‌డబ్ల్యు చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కిట్స్‌డబ్ల్యు కోశాధికారి నారాయణరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్, పి రమేష్ రెడ్డి,ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ యం. శ్రీనివాస్ రెడ్డి, అందరూ డీన్లు, అన్ని హెడ్స్, అధ్యాపకులు,సిబ్బంది, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరా చారి హాజరుకానున్నారు.

డీఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవిని కలిసిన టీఎన్‌జీఓస్



నవతెలంగాణ-సుబేదారి

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవిని టీఎన్‌జీఓస్ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరీ సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,శ్యామ్ సుందర్, కత్తి రమేష్, గౌతం, అలి, ఫాతిమా, పృథ్వీ వెంకటస్వామి, శ్రీనివాస్, నవీన్, మెహబూబ్, విప్లవ్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

అనారోగ్యంతో కారోబార్ మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని పెంచికల్‌పేట కారోబార్ మామిడి స్వామి రెడ్డి (60) బుధవా రం సాయంత్రం మృతిచెందాడు. భార్య ఉమా ఉన్నారు. గత 30 ఏళ్లుగా కారోబా ర్‌గా పని చేస్తున్నాడు. ఆయన మృతిపట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

బాలాజీ మిల్లును తనిఖీ చేసిన సీఐ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం శివారులోని బాలాజీ పారాబైల్ ఇండస్ట్రీని పరిశీలించిన సీఐ పులి రమేష్, ఎస్ఐ రాజ్ కుమార్ , గత ప్రభుత్వం మిల్లర్లకు వరి ధాన్యం అప్పగించిన దానిపై రికార్డులు తనిఖీ చేశారు.

పరిసరాల పరిశుభ్రతతో ప్రజా ఆరోగ్యం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పరిసరాల పరిశుభ్రతతో ప్రజా ఆరోగ్యం మెరుగు పడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు అన్నారు. సేవల్లో పరిశుభ్రత సేవ గొప్పదని. క్లీన్ ఇండియా మిషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు స్వచ్ఛ్ హై సేవా కార్యక్రమం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ బాబు పాల్గొని సిబ్బంది న్యాయవాదులతో కలిసి కోర్టు ప్రాంగణంలో పరిసరాలను పరిశుభ్ర పరిచారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ క్లీన్ ఇండియా మిషన్ లో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం అక్టోబర్ ఒకటి వరకు జిల్లాలోని కోర్టు ప్రాంగణాలలో జరుగుతుందని ఉన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రా రావు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూనూరి సురేష్, ప్రధాన కా ర్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, న్యాయవాదులు మంగళపల్లి రాజ్‌కుమార్, లతీఫ్, సంగేమ్ రవీందర్, ఆరెళ్ళు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లు మహా అద్భుతం

తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గిరిధర్ గోపాల్



నవతెలంగాణ-గణపురం

కాకతీయ నిర్మించిన కట్టడాలు కోట గుళ్ళు మహా అద్భుతంగా ఉన్నాయని వీటిని కాపాడుకునే బాధ్యత ప్రజలపై ఉందని తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ గిరిధర గోపాల్ అన్నారు. బుధవారం ఆయన సతీమణి జానకి, కుమారుడు, కోడలు ఫణి రాజా కశ్యప్, శ్రావణితో కలిసి కోట గుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఎంతో కాలం పని చేశానని ఐటీడీఏ పీవోగా ఇన్‌చార్జి సబ్ కలెక్టర్‌గా ఎంతో అనుబంధం ఉందన్నారు. మేడారం రెండు జాతరాలకు ఐటీడీఏ పీఓగా బాధ్యతలు నిర్వర్తించానన్నారు. ఆ సమయంలో కోట గుళ్ళకు రాలేకపోయానని చాలాకాలం తర్వాత కోటగుళ్లను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. కోటగుళ్ళ శిల్ప సంపద రామప్పను పోలిన విధంగా ఉందని కాకతీయులు ఈ ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని అన్నారు. కోటగుళ్ల చరిత్రను సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి యాదగిరిగౌడ్ వారికి వివరించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. అర్చకులు నాగరాజు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట పంచాయితీ కార్యదర్శి విజేందర్, రెవెన్యూ ఆర్ఐలు దేవేందర్, రహమత్ పాషా. జూనియర్ అసిస్టెంట్ అశోక్, రికార్డు అసిస్టెంట్‌లు తిరుపతి, మల్లేష్ ఉన్నారు.

పౌష్టిక ఆహారం తీసుకోవాలి : సీడీపీఓ

నవతెలంగాణ-చిట్యాల

అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టిక ఆహారాన్ని పిల్లలు, తల్లులు గర్భిణీలు తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ అవంతి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అంగ న్‌వాడీ టీచర్ చింతల సంధ్యారాణి ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ మౌనికతో కలిసి ఆమె హాజరై మాట్లాడారు. పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లల బరువు ఎత్తు ప్రతినెల తీసుకోవాలని అన్నారు. అప్పుడే పిల్లలలో లోపాలను, పోషణ పరిస్థితులను గుర్తించవచ్చని అన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లల మెరుగుదలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 30 మంది పిల్లల బరువు, ఎత్తును చూసి ఒకరికి అన్నప్రాసన కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద,హెల్త్ సూపర్వైజర్ సంజీవరెడ్డి విజిత ఏఎన్ఎం సుమలత ఆశ వర్కర్ కృష్ణవేణి, ఆయా లావణ్య పాల్గొన్నారు.

సీఐ స్వామికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రానికి చెందిన సీఐ తూటీ చర్లస్వామి తండ్రి నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బుధవారం సీఐ స్వామిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు అల్లం రవీందర్, బైరం భద్రయ్య పి స్వామి మడికొండ రవీందర్ రావు, రవీందర్, శ్రీనివాస్‌నాయక్, రాజేందర్ పాల్గొన్నారు.

ఎంఈఓగా కుమారస్వామి బాధ్యతల స్వీకరణ


నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ముగుళ్లపల్లి ఎంఈఓగా లింగాల కుమారస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఎంఎన్ఓ (మండల నోడల్ అధికారి) గా విధులు నిర్వహిస్తున్న వారిని ఎఫ్ఏసి ఎంఈఓగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 24న ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓగా బాధ్యతలను చేపట్టారు. ఎమ్మార్సీ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈయన ప్రస్తుతం మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా, మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది చంద్రమౌళి, వేణు, సదయ్య, సురేందర్, వసంత, రమాదేవి, రమేష్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

తాసిల్దార్ హేమ

నవతెలంగాణ-చిట్యాల



ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులను తమ బోధన ద్వారా తీర్చిదిద్దే సమాజ నిర్మాతలు గురువులేనని తాసిల్దార్ హేమ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమం నిర్వహించారు. వ్యాస పౌర్ణమి సందర్భంగా గురు వందన కార్యక్రమం సందర్భంగా సం దర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కానుగుల రఘుపతి, ప్రధాన కార్యదర్శి గోపగాని, భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఎంపీడీవో రామకృష్ణ, అతిథి పులి సరోత్తంరెడ్డి, ప్రధాన వక్త బుర్ర.సదయ్య , తపస్ జిల్లా అధ్యక్షులు ములకల్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటరామిరెడ్డితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ స్కూల్లోకి వచ్చే పేద విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు, పులి సరోత్తంరెడ్డిమాట్లాడుతూ దేశ, విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు మెమోంటో అందజే సి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎంలు గిరిగాని కృష్ణ ,జాన్సీ మారబోయిన మహేందర్, శ్రీరామ్, రఘుపతి, సాధు, మమత. పాము కుంట్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రంగాపూర్, ఇస్సిపేట సబ్ సెంటర్, పోషణ అభియాన్ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్లను డీఎంహెచ్ఓ మధుసూదన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లల బరువు, ఎత్తు వారి వయసుకు తగ్గట్లు ఉండేటట్టు చూసుకోవాలని సరియైన పోషణ ఆహారాన్ని అందజేయాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టి హబ్ వైద్య పరీక్షలను పెంచేటందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి, డాక్టర్ నవత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల మెరుగుదలకు కీలకం సీసీ కెమెరాలు

- ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-గణపురం

సీసీ కెమెరాల వ్యవస్థ శాంతి భద్రతలను మెరుగు పరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రూ. 6లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. దొంగలను, నేరాలకు పాల్పడిన వ్యక్తులను, అల్లర్లకు పాల్పడిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఉపయోగ పడతాయని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రజల సహకారం ఉండాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విడతల వారిగా నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.





చెల్పూర్ ప్రాతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి, కేటీపీపీ పరిశ్రమలున్నాయని తెలిపారు. చెల్పూర్ నుండి గూడెప్పాడు వరకు 660 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి వ్యాపారులు, ఉద్యోగులు, విదేశాల్లో స్థిర పడిన, ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సర్వే నంబర్ 134లో ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చెరువులు అన్యాక్రాంతం కాకుండా రక్షణ నిమిత్తం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రానున్న 15 రోజుల్లో భూ మాతా పోర్టల్ సేవలు అందుబాటులోకి రానున్నాయని, ఎప్పటి నుండే ప్రభుత్వ భూముల్లో సేద్యం చేస్తున్న రైతులకు పట్టాలు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలు పటిష్ఠ పర్యవేక్షణకు సీసీ కెమెరాల ఉపయోగ పడతాయని అన్నారు. ప్రమాదాలు, అధికవేగంతో వెళ్లే వాహనాలు నిశిత పరిశీలన ఉంటుందని, క్షణాల్లో సిసి కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. త్వరలో జిల్లా మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ 24 గంటలు నిశిత పరిశీలన ఉంటుందని అన్నారు.

అత్యాధునిక కెమెరాలు ఏ ర్పాటు చేసినట్టు తెలిపారు. శాంతి భద్రతలు పర్యవేక్షణలో మన రాష్ట్రం ముందంజలో ఉందని తెలిపారు. రంగాపూర్ గ్రామంలో జరిగిన దొంగతనం సీసీ కె మెరాలు పరిశీలన ద్వారా ఛేదించామని అన్నారు. కమిటీ పర్యవేక్షణ ఉంటుం దని నేరాల ఆధారాలు, ప్రమాదాలు త్వరితగతిన గుర్తించి శిక్షలు అమలయ్యేలా సీసీ కెమెరాలు పని చేస్తాయని పేర్కొ న్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎస్పీ సంపత్‌రావు, చిట్యాల సీఐ మల్లేష్, ఎస్సై రేఖ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేదంటూ ఇంటిని కూల్చిన అధికారులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొంపెల్లి శివారు సర్వేనెంబర్ 170/3/1లోని 18 గుంటల ప్రభుత్వ భూమిలో ఇంటిని నిర్మించారనే నెపంతో మోరే వెంకటయ్య అనే వ్యక్తి ఇంటిని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు బుధవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ..గత 20 సంవత్సరాల నుండి ఈ భూమిలో కాస్తులో ఉన్నామని, మా పేరుమీద పట్టా పాను బుక్కు ఉందని అయినప్పటికి సంబందిత అధికారులు మాఇంటి ని కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాల నుండి ఇక్కడ ఉంటూ జీవనం కొనసాగిస్తున్నామని, ఉన్నపలంగా అధికారులు కూల్చడంతో రోడ్డున పడతామని ఈ విషయం పై ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ చొరవ చూపి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రారంభం నుండి గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా వివిధ పాఠశాలకు వెళ్లిన ప్రిన్సిపాల్ నలుబాల సుమన్ తో సహ 17మంది ఉపాధ్యాయులకు బుధవారం మోడల్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ఉద్యోగ విధుల్లో బదిలీలు సహజమని పనిచేసిన చోట మంచి గుర్తింపు తెచ్చుకోవడం ఉపాధ్యాయుల గొప్పతనమని వారు పేర్కొన్నారు. ఎక్కడ విధులు నిర్వహించినా విలువలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే విధంగా ఉపాధ్యాయులంతా కషిచేసి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు ఆకాంక్షించారు. ఇక్కడ పనిచేసిన సమయంలో తనకు ఎంతో సహకరించిన ప్రజలకు విద్యార్థులకు అధికారులకు ప్రజాప్రతినిధులకు కతజ్ఞతలు తెలిపారు

పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

- కాటారం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



తెలుగు విశ్వవిద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని కాటారం మండల ఆర్యవైశ్యులు కోరారు. బుధవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఇచ్చిన పిలుపుమేరకు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పొట్టి శ్రీరాములు ఏ రాష్ట్రా నికి ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని అన్నారు. దేశం గర్వించదగ్గ నాయకు డని భాష ప్రయుక్తరాష్ట్రాలకు ఆద్యుడు అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో చురు కుగా పాల్గొని మహాత్మా గాంధీ ప్రశంసలందుకున్న గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములని కొనియాడారు. సురవరం ప్రతాపరెడ్డి పేరును వేరే కొత్త ప్రాజెక్టుకు పెట్టాలని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి ఇస్తే రాములు పేరుని కొనసాగించాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, మండల శాఖఅధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, కోశాధికారి కముటాల రవిందర్, ఎం ఎల్ ఎన్ మూర్తి, బచ్చు ప్రకాష్ ,అల్లాడి శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్, మద్ది కమల మనోహర్ లు పాల్గొన్నారు.

దివ్యాంగుల గుర్తింపునకు క్యాంప్

నవతెలంగాణ-మహదేవపూర్



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని దివ్యాంగుల గుర్తింపునకు క్యాంపు నిర్వహించినట్లు తాసిల్దారు ప్రహ్లద్ రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో అలీంకో, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకర ణాలు దివ్యాంగుల గుర్తింపు క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఇది బ్యాంకులకు ఉపకారణాలు అందించేందుకు మహాదేవపూర్, పలిమెల, మల్హర్ మండలాల 140మంది దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి అర్హతలున్న వారికి పరికరాలు వచ్చాక అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, మాజీ ఎంపీపీ రాణిబాయి, పలిమెల ఎంపీడీవో శ్రీనివాస్, సీడీపీఓ రాధిక, తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం మండల అధ్యక్షుడుగా కాసాని శ్రీశైలం యాదవ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు నాచారం గ్రామానికి చెందిన కాసాని శ్రీషైలం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా జిల్లా అధ్యక్షుడు మేకల సంపత్ యాదవ్ తెలిపారు. బుధవారం మండలంలోని కొయ్యుర్ కమ్యూనిటీ హాల్లో కాటారం డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరి స్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవ సంఘం నూతన కమిటీని నియామకం చేశారు. ఉపాధ్యక్షులుగా కోడారి బాపు యాదవ్, రాగం ఐలయ్యయాదవ్, అప్పాల పోచయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శిగా జక్కు లక్ష్మయ్యయాదవ్, కోశాధికారిగా బియ్యని కుమార్ యాదవ్, సహాయ కార్యదర్శిగా మూడెత్తుల రమేష్ యాదవ్‌తోపాటు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారప్రతినిదిగా దాసరి రాజయ్య యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, రామన్న యాదవ్, బొంతల రాజు యాదవ్, సిద్ధి లింగమూర్తి యాదవ్, చినమల్లు యాదవ్,చింతల కుమార్ యాదవ్,పంచిక మల్లేష్ యాదవ్,అక్కల బాపు యాదవ్, సతీష్ యాదవ్,చెంద్రయ్య యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, మెరుగు రాజయ్య యాదవ్,రాజవీరు యాదవ్ పాల్గొన్నారు.

'రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటాం'

నవతెలంగాణ-మహదేవపూర్

హాదేవపూర్ మండల బీజేపీ సీనియర్ నాయకులు మంథని రాజేందర్ ఇటీవల మరణించారు. బుధవారం ఆయన కుటుంబాన్ని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ కన్వినర్ మల్క మోహన్ రావు, మహాదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మాజీ అధ్యక్షులు శ్రీమాన్, దుర్గం తిరుపతి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సూరం మ హేష్ రెడ్డి,ఐలయ్య యాదవ్,కొక్కుల శ్రీనివాస్, మనోజ్ తదితరులు ఉన్నారు.

దళిత బంధు అందేలా చూడాలి

- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

దళిత బంధు రెండవ విడత ఇటీవల ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు విడుదల చేసిన నేపథ్యంలో మంథని నియోజకవర్గ దళితులకు దళిత బంధు అందేలా చూడాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు బుధవారం దళిత బందు సాధన సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సంపత్ మహారాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంథని నియ్మెజకవర్గం నుండి మంత్రిగా రాష్ట్ర ప్రభుత్వంలో కీలకభూమిక పోషిస్తున్న దుద్దిళ్ళ శ్రీధర్ దళితబంధు లబ్దిదారుల పక్షాన ప్రత్యేక చోరవ చూపి నిధులు మాంజూరి చేయిస్తారని ఆశాభావం వ్యక్తం చేసినట్లుగా తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సమ్మయ్య, మంథని మధు, మంథని సమ్మయ్య పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుబడితే సీజ్ చేస్తాం : ట్రాఫిక్ ఎస్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం నుంచి నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుబడితే సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని భూపాలపల్లి ట్రాఫిక్ రాణా ఎస్సై సీహెచ్. శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం స్తానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు పది నుంచి 15 నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుబడుతున్నాయని జరిమానాలు విధిస్తున్నప్పటికీ వారిలో మార్పు రావడం లేదన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఆదేశానుసారం గురువారం నుంచి సీజ్ చేస్తామన్నారు. కోర్టుకి అప్పగిస్తే న్యాయమూర్తి భారీ జరిమానా విధించే అవకాశం ఉంటుందని వాహన దారులంతా వారి వాహనాలకు నెంబర్ ప్లేట్లను అమర్చుకోవాలని సూచించారు లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పల్లె ప్రకృతి వనాలపై పట్టింపు కరువు ?

- పిచ్చిమొక్కలు, గడ్డితో నిండిన ప్రకృతి వనాలు
- నిర్వహణ లేక నిరుపయోగంగా మారుతున్న వైనం

నవతెలంగాణ-మల్హర్‌రావు



పట్టణాలకు ధీటుగా పల్లెల్లో పార్కులు ఉండా లనే లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో మహా త్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె ప్రకతి వనాలను ఏర్పాటు చేసింది. అప్పట్లో పల్లె ప్రకతి వనాల్లో ఎంతో మంది ప్రయా ణికులు, పాదచారులు సేద తీరేవారు. కానీ రాను రాను వాటి నిర్వహణ సరిగాలేకపోవడంతో ప్రస్తు తం నిరుపయోగంగా మారాయి. పల్లె ప్రకతి వనా ల్లో పిచ్చిమొక్కలు, గడ్డి ఏపుగా పెరిగి కనీసం కూర్చునేందుకు కూడా అనువుగా లేకుండా ఉన్నాయి.

మండలంలో 15 గ్రామపంచాయతీలుండగా అన్ని గ్రామాల్లో కలిపి 20 పల్లె ప్రకృతి వనాలు వినియోగంలో ఉన్నాయి. అప్పట్లో పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు రూ. లక్ష నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ ఆ తర్వాత నిర్వహణ లేకపోవడంతో చాలా గ్రామాల్లో ప్రకతి వనాలు నిరుపయోగంగా మారాయి. కొన్ని చోట్ల మందుబాబులకు అడ్డాగా మారాయని ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి ప్రకతి వనాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకరావాలి

పల్లెప్రకతి వనాలను అనువుగాని స్థలాల్లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాటిల్లో పిచ్చిమొక్కలు పెరగడంతో కూర్చునేందుకు అనువుగా లేవు.కొన్ని చోట్ల వనాలు మందుబాబులకు అడ్డలుగా మారాయి.ప్రకతి వణాల్లో వాకింగ్, ట్రాకింగ్ పిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల వస్తువులను ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకరావాలి.

- అక్కల బాపుయాదవ్, యువైఏప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

అందుబాటులోకి తెస్తాం

గ్రామాల్లోని పల్లెప్రకతి వనాలను అందుబాటులోకి తెస్తాం.వర్షాల వలన కొన్ని పల్లెప్రకతి వణాల్లో గడ్డి,పిచ్చిమొక్కలు పెరిగాయి. వాటిని గ్రామపంచాయితి సిబ్బందితో తొలగిస్తాం.

-శ్యాం సుందర్, ఎంపీడీఓ

రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి ,చెన్నూరు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పాలకుర్తి మండలం లోని గూడూరు గ్రామంలో శాఖ మహాసభకు పనికిరభాస్కర్ అధ్యక్షత వహించగా శాఖా మహాసభ సూచికగా సీపీఐ(ఎం) జెండాను కనుకరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వార్ నిర్మాణంలో ఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా చెరువులకు గండిపెట్టి నీరునిల్వలేకుండా చేయడం వల్ల రైతుల పంటలు పండించుకో లేక అవస్థలు పడుతున్నారన్నారు. రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగుతుందని ఇట్టి రిజర్వాయర్ నిర్మాణం కొరకు పూర్తి కావడానికి నిర్దీత సమయం కేటాయించి పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతుల రూ.2 లక్షల రుణమాఫీని చేయాలన్నారు. రైతులకు ఇస్తానన్న రైతు భరోసా కూడా వానకాలం సీజన్ అయిపోతున్న రైతులకు ఇవ్వక పోవడం శోచనీయమన్నారు. బ్యాంకుల్లో రూ.2లక్షల పైబడి రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తానన్న మొత్తానికి పైబడి ఉన్న డబ్బును చెల్లిస్తేనే మాఫీ చేస్తామనడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పక్కన పెట్టి మతాల పేరుతో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సీనియర్ నాయకులు మాసంపల్లి నాగయ్య,గడ్డి బుచ్చయ్య, మచ్చుపాడు సోమయ్య, జ్యోతి కొమురయ్య, నాయిని చిన్న మల్లేష్, బెల్లి విజయ, నక్క సంపూర్ణ, నాయిని సోమలక్ష్మి, ఎం.శాంతమ్మ, టి.శాంతమ్మ కే.స్వప్న, లింగన్న, తోటకూరి నరసయ్య, సాంబ కుమార్, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ శాఖలు ఎన్నిక

నాయిని శ్రీనివాస్, పూజారి మహేంద్ర సెల్ కార్యదర్శులుగా సహాయ కార్యదర్శిగా పనికరి పద్మ, గ్రామ కార్యదర్శిగా బెల్లి సంపత్, కమిటీ సభ్యులుగా నాయిని శ్రీనివాస్, పూజారిమహేంద్ర, పనికరి పద్మ పనికిరా రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 27న నిర్వహించబోయే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రఘునాథపల్లి మండల కార్యదర్శి పొదల లవకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజ్ రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్నిరోజులు గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటన్నారు. సంక్షేమ వసతిగృహాల నిధుల్ని కేటాయించాలని విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అసెంబ్లీ ముట్టడికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. 27న హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే విద్యార్థి మహాగర్జనకు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కందుకూరి వంశీతేజ, రవికిరణ్, అజయ్, మానస, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ మాజీచైర్మన్‌లు ఎర్రమల్ల సుధాకర్, వేమనళ్ల సత్యనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మన్ కంచె రాములుపై కేసు నమోదు చేసినట్లు జనగామ సిఐ దామోదర్‌రెడ్డి బుధవారం తెలిపారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాల ప్రాంతానికి చెందిన రాగుల శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

అక్రమంగా మట్టి తరలింపుపై ఉపేక్షించేది లేదు

మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రకతి విఘాతం కలిగించే పనులు, అక్రమంగా మట్టిని తరలించినా ఉపేక్షించేది లేదని మైనింగ్ శాఖ అసి స్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.విజయ్ కుమార్ హెచ్చరించారు. చిల్పూర్ మండల కేంద్రంలో ఎం పీడీఓ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధ ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూఎక్కడైనా మట్టిని అక్రమంగా తరలి స్తే చర్యలు తీసుకోవాలని కిందిస్థాయి అధికారులకు సూచించారు. ముఖ్యంగా మండలంలోని నష్కల్ గ్రామంలో భారీఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం ఉందని, రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనుమతులు లేకుండా రవాణాచేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు, వాహనాలు సీజ్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. నీటి వనరులు, భూవనరులు, అటవీ వనరులకు హానీ కలిగించినా, చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘించినా వాల్టా చట్ట ప్రకారం శిక్షకు అర్హులవుతారన్నారు.

ఇప్పటికే జిల్లా పరిధిలో 18కేసులు నమోదయ్యాయని చెప్పారు. సహజవనరులు, ప్రకతి విఘాతం కలిగించే ఎవరినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ మధుసూధన్, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్సై నవీన్ కుమార్, పంచాయితీ కార్యదర్శి స్నేహ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటిని అందించి మన్ననలు పొందాలి

జిల్లా పంచాయితీ అధికారి స్వరూపరాణి


నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీరు అందించి, మన్ననలు పొందాలని జిల్లా పంచాయితీ అధికారి స్వరూపరాణి ఆకాంక్షించారు. బుధవారం చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. చేతి పంపుల మరమ్మతు, గొట్టపు బావులకు అమర్చిన పంపుసెట్లు, పానెల్ బోర్డులు బాగు చేయడం, నీటిని సరఫరా చేసే పైపులైన్లకు, నల్లాలకు లీకేజీలు ఏర్పడితే మరమ్మతు చేయడం, నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించడంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ ఇచ్చి సుశిక్షితులుగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన సహాయకులు గ్రామాల్లో సురక్షితమైన మంచినీరు ప్రజలకు అందించి మన్ననలు పొందాలన్నారు. ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీరు అందించి, మన్ననలు పొందాలని మిషన్ భగీరథ ఏఈ లక్ష్మీపతి అన్నారు. గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ రాజయ్య, డీఈఈ సూర్య, రాజు, ఎంపీఓ మధుసూదనచారి, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై పోరాటమే సీపీఐ(ఎం) లక్ష్యం

కొడవటూరు నూతన గ్రామ కార్యదర్శిగా మిన్నలాపురం ఎల్లయ్య



నవతెలంగాణ-బచ్చన్నపేట

సమస్యలపై పోరాటం, హక్కుల సాధనకు ఉద్యమించడమే సీ పీఐ(ఎం) లక్ష్యం అని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూరులో సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నీలా మన్నెమ్మ అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో విజేందర్,వెంకటేష్‌లు మాట్లా డుతూ నిరంతరం ప్రజా సమస్యలపై, ప్రజల హక్కులకై పోరాడే సీ పీఐ(ఎం) పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యులు ప్రజా సమస్యలే అజెండాగా తన వంతుగా పోరా టాల్లో భాగస్వాములై ముందుకు తీసుకుపోయేవిధంగా కార్యకర్తలందరు అంకితభావంతో కృషి చేయాలన్నారు. అనం తరం సీపీఐ(ఎం) కొడవటూరునూతన గ్రామశాఖ కార్యదర్శిగా కామ్రేడ్ మిన్నలాపు రం ఎల్లయ్యను పార్టీ సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు, పాలెం రాములు, బండ పోశ వ్వ, మిన్నలాపురం శ్రీధర్, మల్లం అంజమ్మ, పాకాల కవిత, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారిన మోడీ సర్కార్

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్



నవతెలంగాణ-జఫర్‌గఢ్

సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొత్తుగా వ్యవహరిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ విమర్శించారు. మండలంలోని తమ్మడపల్లి (జి)లో బుధవారం గ్రామ మహాసభను వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మహాసభ సూచికగా పార్టీసీనియర్ నాయకులు ఉప్పునూతల మల్లయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎండీ.అబ్బాస్ మాట్లాడుతూ స్విస్‌బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామన్న బీజేపీ హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ రంగ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేక మంది పెద్దలు పారిపోయారన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నా అరికట్టడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రతీ యేటా 2 కోట్ల ఉద్యోగాలు రాకపోగా పదేళ్లకాలంలో కాలంలో సుమారు 18 లక్షల ఉద్యోగాలను తొలగించారని ఆందోళనవ్యక్తం చేశారు. కేంద్ర, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజలను చైతన్యం చేయాలని పార్టీశ్రేణులకు ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేద ప్రజలపట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందన్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్ళలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 8నెలలు గడుస్తున్నా పేదోడి సొంతింటి కలకలగానే మిగిలిపోతుంది అన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన గ్యారంటీ సొంత ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5 లక్షలు ఇస్తామన్న హామీ నేటికీ అమలు కావడం లేదన్నారు. రేషన్‌కార్డు లేక అనేకమంది కుటుంబాలు అనేక తీవ్ర పడుతున్నాయని వెంటనే రేషన్‌కార్డులు మంజూరుకు మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో గ్రామకార్యదర్శిగా వడ్లకొం డ సుధాకర్, శాఖా కార్యదర్శులుగా వేల్పుల పెద్ద రాములు, చిలువేరు మల్లేష్, ముక్కెర రాజు, రాపర్తి రజిత, గుగ్రపు శృతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య,అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చందునాయక్, ఎండీ.షబానాలు పాల్గొన్నారు.

మహిళశక్తి పథకంతో మహిళల ఆర్థిక స్వావలంబన

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మహిళశక్తి పథకంతో మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్లు నెలకొల్పి ఆర్థిక పురోగతి సాధించాలని, ఈ పథకంతో మహిళలు ఆర్థిక సోమవారం సాధించాలని, పథకంఅమలుతో జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వీరనారి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడియం కావ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ మహిళ ఒక వ్యాపారవేత్త కావాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో తోటి మహిళకు ఆదర్శంగా నిలవాలన్నారు. మహిళలను సంఘటితపరచి ఆర్థిక పురోగతి సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని మహిళశక్తి పథకాన్ని ప్రవేశపెట్టి మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ద్వారా విభిన్న యూనిట్లను అందిస్తున్నదని అన్ని రంగాలలో మహిళలు రాణించి ప్రగతిపథంలో దూసుకుపోవాలన్నారు.

కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులనే చేపట్టి మహిళలు ఆదాయం గడించాలన్నారు. ఇప్పటి వరకు మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తూ జిల్లాలో అభివద్ధి పథంలో కొనసాగుతూ సాధికారత సాధిస్తున్నారన్నారు. మహిళా సభ్యులందరు రుణాలు పొందేలా అధికారులు, మహిళా సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. రుణాల రికవరీ పెరిగిందని, భవిష్యత్‌లో రికవరీ అనే పదం ఉండరాదన్నారు. రూ.2లక్షలు రుణాలు పొందే మహిళలు 5లక్షల రుణాలు పొందేందుకు, అలాగే 5లక్షల రుణాలు పొందేవారు రూ.10లక్షలు పొందేలా ముందుకు రావాలన్నారు. జిల్లాలోని మహిళా సంఘాలు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టించే పనులు చేపట్టి విజయవంతంగా పూర్తిచేసారన్నారు. అనంతరం డిఆర్డిఓ అధికారులు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డిఆర్డిఓ వసంత, జెడ్పిసిఈఓ సరిత, జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ఆర్‌డీఓ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. మండలంలోని శివునిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి 68వ ఎస్జీఎఫ్ఐ క్రీడలు ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 14-17 ఏళ్లు కలిగిన బాలురకు కబడ్డీ, ఖో-ఖో వాలీబాల్ క్రీడలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యబోధనతో పాటు, క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. ఎస్జీఎఫ్ఐ ద్వారా క్రీడలను పాఠశాలలో ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించవచ్చునన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతీ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, సీఐ జి.వేణు, ఎంఈఓ కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు సంపత్, ఎండీ.దస్తగిరి, కొండ రవి, శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటొరెడ్డి, గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, సుభాష్, సుధాకర్, చందర్, రాజు, మహేందర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు : కలెక్టర్

ఆయిల్‌ఫామ్ సాగులో జనగామకు 5వ స్థానం

కేంద్రం దిగుమతి సుంకం పెంచడంతో పెరగనున్న ధర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆయిల్‌ఫామ్‌సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని సాగు విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్రంలోనే జనగామ జిల్లా ఐదవ స్థానంలో ఉందని ఆయిల్ ఫామ్ సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్షించి అందుకు సంబంధించిన వివరాలను అందజేశారు. దేశంలో వంట నూనెల వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని, వంట నూనెల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పామాయిల్ సాగుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందున ఇందుకు గాను రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, అందుకోసం అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందని, ఆయిల్‌ఫామ్ సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధరకాల సబ్సిడీలు ఇవ్వడంతో పాటు మొక్కల అందజేత నుంచి డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు, తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సాహకాలనిస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం కృషితో కేంద్రం దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుంచి 27.5శాతంకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో ఆయిల్ పామ్ గెల ధర టన్నుకు రూ.16,500 పెరిగే అవకాశమున్నందున ఇక ఆయిల్‌ఫామ్ రైతుకు మంచి ధర పలికి మేలు జరుగనుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగు విస్తీర్ణం, ప్రోత్సాహంపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించి, రైతును ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు మార్గాల్లో కషి చేస్తోందని చెప్పారు. రైతులకు అధిక ధరలను అందించి, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలంటే ముడిపామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి, దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొనే విధంగా చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున లేఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఫలితంగా సెప్టెంబర్ 13న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5% నుంచి 27.5%కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను 792 ఎకరాలకు డ్రిప్ పరికరాలకు పరిపాలన అనుమతులు ఇచ్చామన్నారు. 1225 ఎకరాలకు గాను మొక్కలని పంపిణీకి పరిపాలన మంజూరు చేయగా, ఈ వార్షిక ప్రణాళికలో భాగంగా 875 ఎకరాల్లో రైతులు మొక్కలను నాటారన్నారు. 2021 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 6655 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటడంతో ఇప్పుడు జనగామ జిల్లా రాష్ట్రంలోనే 5వ స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు.





ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో గంగోత్రి సంఘం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్‌తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు వ్యాపారరంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. తోటి మహిళలకి ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ వివిధ విభాగలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి నాణ్యత తో కూడిన ఆహారంతోపాటు రుచికరంగా కూడా భోజనం ఉండాలని క్యాంటిన్ వారికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బొట్ల శ్రీనివాస్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జనగామ



సీపీఐ(ఎం)సీనియర్ నేత, సీఐటీయూ జనగామ జిల్లా మాజీ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శి బొట్ల శ్రీనివాస్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఉపముఖ్య మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య పరామర్శించారు. బొట్ల శ్రీనివాస్ సంతాప సభ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభకు సీపీఐ(ఎం)తో పాటు పలు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు బొట్ల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ తాటికొండరాజయ్య శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కామ్రేడ్ పూట్ల శ్రీనివాసు మృతి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరనిలోటన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన శ్రీనివాస్ మృతి బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాష్, బోట్ల శేఖర్, ధర్మబిక్షం, కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు మల్లిగారి రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మ జయంతిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

భూమికోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక పోషించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని విజయవంతం చేయాలని తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26న ఐలమ్మ పోరాడిన గడ్డపైన తొలిసారిగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐలమ్మ జయంతి సందర్భంగా రాజీవ్ చౌరస్తాలోని ఐలమ్మ విగ్రహం వద్ద నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి, అంజమ్మ పాల్గొన్నారు.

లింగాలఘణపురం : భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి తెలంగాణ తల్లి రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ 129వ జయంతి గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని రజక సంఘం మండల అధ్యక్షుడు దీకొండ రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తుందని గ్రామంలోని ప్రతీ రజకుడు ఐలమ్మకు నివాళులు అర్పించాలన్నారు.

నాణ్యమైన భోజనం అందించకుంటే చర్యలు

పాలకుర్తి ఎంపీడీవో రాములు

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడి కేంద్రాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించకుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో రాములు స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలో గల అంగన్వాడీ కేంద్రంతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతోపాటు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరి శుభ్రతపై దృష్టి పెట్టాలని సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రతను పాటించే విధంగా ప్రతి ఒక్కరూ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా నేటి నిలువలను లేకుండా చేయాలని అన్నారు. నీటి నిలువలతోదోమల ఉధృతి బాగా పెరుగుతుందని, దీంతో సీజనల్ వ్యాధులకు దారితీస్తున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమంల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారిగా జానకి

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల విద్యాశాఖ అధికారిగా నెల్లుట్ల జానకి మండల కేంద్రంలో బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం, గ్రామాల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి, వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోని వరి, పత్తి పంటలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం. ఏరువాక కేంద్రం, భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త. డాక్టర్ అనిల్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి,పత్తి పంటల్లో బ్యాక్టీరియా నల్ల మచ్చ తెగులు, కాయ కుళ్ళు తెగులు, పూత,గూడ, కాయ రాలడం వంటి సమస్యలను గమనించామని, ఈ సమస్యలకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను మండల కేంద్రానికి చెందిన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనగామ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బీన, మండల వ్యవసాయ అధికారి సంతోష, అమల, రేష్మ, ప్రవళిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు...

కేసముద్రం ఎంఈఓగా కాలేరు యాదగిరి

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం ఎంఈఓగా కాలేరు యాదగిరి బాధ్యతలు చేపట్టారు. ఆయనకు స్వాగతం పలికి పలువురు సన్మానించారు. మాజీ మండల విద్యాశాఖాధికారి కొత్త జగన్మోహన్ రెడ్డి, కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, మండల విద్యా వనరుల కేంద్రం ఎంఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, డెటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, సీఆర్పీలు మహమ్మద్ సుల్తానా, నేరెళ్ల పద్మ ఐఈఆర్పి ఉపేందర్, మెసెంజర్ బానోత్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి ఎంఈఓగా రూపారాణి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి ఎంఈఓగా జె రూపారాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల సమస్యల్ని తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని అన్నారు. నిత్యం ప్రభుత్వ పాఠశాలను పర్యవేక్షిస్తానాని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఇనుగుర్తి మండలశాఖ ఆధ్వర్యంలో ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాగి సోమ నరసయ్య, చారి, మండల అధ్యక్షుడు సామల రమేష్, జిల్లా కోశాధికారి బొంగోని బాలరాజు, ఉపాధ్యాయ బందం వీరన్న, వెంకటేశ్వర్లు, యాకయ్య, యాదగిరి, ప్రవీణ్, సమ్మిరెడ్డి, సంపత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర ఎంఈఓగా బుధారపు శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రతి మండలానికి విద్యాశాఖ అధికారిని నియమిస్తూ మంగళవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండల నోడల్ హెచ్ఎంలకు ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించారు. బుధవారం మండల ఇన్‌చార్జి విద్యా శాఖ అధికారిగా బుధారపు శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, సంఘం నాయకులతో కలిసి ఆయనను సన్మానించారు. బిల్లా నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శివరాత్రి అంజయ్య, జిల్లా కార్యదర్శి బోనగిరి వేణు మాధవ్, ఉపాధ్యాయులు చిరంజీవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మండల ఎంఈఓగా బుచ్చయ్య

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి(ఎంఈఓ)గా మహంకాళి బుచ్చయ్య నియమితులయ్యారు. గతంలో డివిజన్లోని ఐదు మండలాలకు విద్యాశాఖ అధికారిగా రాము పనిచేశారు. అయితే ప్రస్తుతం ప్రతి మండలానికి విద్యాధికారిని నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు వెలువడిన క్రమంలో తొర్రూరు మండల విద్యాశాఖ అధికారిగా బుచ్చయ్య నియమితులయ్యారు.

ఇన్‌చార్జి ఎంఈఓకు ఏటీఎఫ్ సన్మానం

నవతెలంగాణ-గార్ల

గార్ల ఇన్‌చార్జి ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన మంకిడి వీరభద్రంను బుధవారం ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్(ఏటిఎఫ్) అధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మా నించారు. మండల విద్యాశాఖలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యను మరింత పటిష్ఠ పరిచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు మోకాళ్ళ రామచంద్రు, జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన బిక్షం, ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు సిద్దమైన జోగ య్య, కబ్బాకుల వెంకన్న, చుంచు రవీందర్, పూనెం రవికుమార్, జబ్బా వీరస్వామి, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- గూడూరు

గూడూరు ఎంఈఓగా జె రవికుమార్ బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అయోధ్యపురం జెడ్‌పిపిఎస్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ బాధ్యతలను స్వీకరించారు. మండలంలోని ఎమ్మార్సీలు. వివిధ ఉపాధ్యాయ సంఘాల కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్యపురం గ్రామపంచాయతీలో ఆయనను గ్రామ పెద్దలు సత్కరించారు. వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, మాదాసి రమేష్. పూజారి శంకర్, సుధాకర్లు పాల్గొన్నారు.

వరద ముంపునకు గురైన రాష్ట్ర నాయకుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గార్ల

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం లోని మున్నేరు వరదనీటి ముంపునకు గురైన సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి సోమయ్య కుటుంబానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం ఖమ్మంలోని ధ్వంస లపురం గ్రామంలో నివాసం ఉంటున్న పి సోమయ్య ఇంటికి వెళ్ళి వరదలతో పాక్షికంగా దెబ్బతిన్న ఇంటిని పార్టీ మండల నాయకులు పరిశీలించారు. రూ.15వేలను అర్థిక సహాయంగా అందించారు. తనకు అండగా నిలుస్తున్న పార్టీ నాయకులకు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, అంబటి వీరాస్వామి, ఇమ్మడి గోవింద్, చింత ఎల్లయ్య సంగు నాగరాజు, తెలగర్ల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి ఆటో డ్రైవర్ల సహకారం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు వారి తల్లిదండ్రులైన ఆటో డ్రైవర్లు చేయూతను అందించారు. విద్యార్థులకు మౌళిక సదుపాయాలు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతుం డడంతో తల్లిదండ్రులు చొరవ చూపారు. ఈ మేరకు మోడల్ స్కూల్లో బాత్ రూంలను మరమ్మతులు చేయించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులైన ఆటో డ్రైవర్లు రూ.5వేలను బుధవారం ప్రిన్సిపాల్ నవీన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావడం, అందులోనూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వారు ఉండడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలు వురు ఆటోడ్రైవర్లు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో ప్రిన్సిపాల్ తో సహా ఉపాధ్యాయ బృందం అంతా బదిలీపై కొత్తవారు వచ్చారని తెలిపారు. పాఠశాల నిర్వహణ గతంలో మాదిరిగా కాకుండా మెరుగ్గా ఉందని అన్నారు. విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి తమ వంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఇదే తరహాలో ప్రతి ఒక్కరూ పాఠశాలకు ఎంతో కొంత సహకారాన్ని అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన అశోక్, బేతు అశోక్, ఎండి .గుంషావలి, కత్రి సుభాష్, వేణువంక వెంకటేశ్వర్లు, పింగిలి కిషోర్, బండారి నాగరాజు, బాలు, నరేటి నరేష్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

సహాయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : రెడ్ క్రాస్

నవతెలంగాణ- కేసముద్రం రూరల్

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది అని, రక్తదానం కార్యక్రమాల్లో సహాయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్, రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని ఆర్యవైశ్య భవన్‌లో సహాయ ఫౌండేషన్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫౌం డేషన్ అధ్యక్షులు చరణ్ గౌడ్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీవీ ప్రసాద్, రావుల రవిచందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయ వచ్చని సూచించారు. రక్తదానం ద్వారా అత్యవసర సమయాల్లో ఉన్న వారికి మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్లం రమ, సహాయ ఫౌండేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు తోనుపూనూరి సాయి కష్ణ,గొర్రె వెంకన్న, కోదండ పాణి,ఇమాన్ గుగులోత్ వీరు నాయక్ తరాల భరత్, ఖ్యాతి, యస్వంత్, ప్రతిభ, లలిత, బాలు,సతీష్, చంటి, ప్రశాంత్, కిరణ్, సుధాకర్, సురేష్,పిప్పి భరత్, విష్ణు, వెంకన్న రాజేష్, యాకయ్య దూషంత్, సంజుయ్, కష్ణ ప్రసాద్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పరిరక్షణ కమిటీ సభ్యులకు సంఘీభావం

మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



నవతెలంగాణ-బయ్యారం

సీఎంసీ స్థల పరిరక్షణ కమిటీ సభ్యులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి గార్ల పోలీస్ స్టేషన్ లో ఉంచడంతో విషయం తెలుసుకున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ గార్ల పోలీస్ స్టేషన్ కు వచ్చి స్థల పరి రక్షణ కమిటీ సభ్యులకు తన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండించారు.

ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం: బిందు నాయక్

మండల కేంద్రంలోని సీఎంసి స్థల పరిరక్షణ కమిటీ సభ్యులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదని, ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ తెలిపారు.

పేదల ఇండ్లను కూల్చొద్దు

- ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి
- ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

'పొట్టకూటి కోసం, ఉపాధి కోసం ఊరు వదిలి మానుకోటకు వచ్చి ప్రభుత్వ స్థలాలలో పేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చొద్దు. మున్సిపల్ అధికారులు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి. ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించి పేదల పక్షాన నిలబడాలి'. అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ కోరారు బుధవారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యఅతిథిగా సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... మహబూబాబాద్ పట్టణంలో నిరుపేదలు గుండ్లకుంట కాలనీ, ఆకుల లక్ష్మయ్యనగర్ గోపాలపురంలో 35సంవత్సరాల నుండి ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారు అన్నారు. వారికి అన్ని ఆధారాలు ఉన్నాయని, ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని అన్నారు. 58 జీవో ప్రకారం పట్టాలు ఇచ్చారని అన్నారు. కరెంటు మీటర్లు వచ్చాయని, ఇంటి నంబర్లు ఉన్నాయని, ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నారని అన్నారు. ఆధార్ రేషన్ కార్డు కూడా ఉందన్నారు. ముఖ్యమంత్రి పేదల ఇండ్లను కూల్చమని హామీ ఇచ్చారని అన్నారు. కానీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మానుకోట అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూమి, చెరువు శిఖం భూమి అంటూ మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయంలో ఎమ్మెల్యే, ఎంపీ చొరువ తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మున్సిపాలిటీని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుంట ఉపేందర్, చీపిరి యాకయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, చాగంటి భాగ్యమ్మ, మచ్చ వెంకన్న, గుడ్ల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే కార్పొరేట్‌స్థాయి విద్య

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్/తొర్రూరు

ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పొరేట్‌స్థాయి విద్య రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని చర్లపాలెం పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన 12 కంప్యూటర్ ల్యాబ్‌లను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, తొర్రూరు ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్పొరేట్‌స్థాయిలో కంప్యూటర్ నేర్పించేం దుకు కంప్యూటర్‌లను అందజేసినందుకు బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మెన్ కృష్ణ పాడిశేటికి కృతజ్ఞతలు తెలిపారు. బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణికుమార్ సింహాద్రి, ప్రముఖ వ్యాపారవేత్త, ఫౌండేషన్ సభ్యుడు అమూల్య రెడ్డి, ప్రముఖ ఆహార నిపుణులు ఉత్తర శ్రవణ్, ఫౌండేషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ వంశీ కచం, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజర్ జిడ్డు సూర్య, టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి. మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

బోరు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే...



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎండి షరీఫ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మంచినీటి బోరు పనులను బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. దీనితో కళాశాల విద్యార్థులకు తాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు సమాజ సేవకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. మధురవలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు విక్రమ్ కుమార్, సభ్యులు ప్రవీణ్, దేవరకొండ కృష్ణప్రసాద్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంసీ స్థలంపై 'రగడ'!





స్థలంలో అక్రమ నిర్మాణాలు
బయ్యారం మండలంలో భయాందోళనకర వాతావరణం
ఆందోళనకు సిద్ధమైన అఖిలపక్ష పార్టీల నాయకులు
భారీగా పోలీసుల మోహరింపు, ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని సీఎంసీ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవ్వగా విషయం తెలుసుకున్న పోలీసులు ఉదయం నుంచి మండలంలో భారీగా మోహరించి ముందస్తు అరెస్టులు చేయడంతో సీఎంసీ స్థలంపై బుధవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 687లోని వివాదాస్పద భూమిలో నిర్మాణాలు చేపట్టడంపై అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం కావడంతో పోలీసులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు భూమిని 1999-2001లో గోగినేని శేషగిరిరావు అనే వ్యక్తి గ్రామ అభివృద్ధి కోసం తెల్ల కాగితంపై రాసి ఇవ్వగా, తాజాగా భూముల రేట్లు పెరగడంతో పలువురు ఈ భూమిపై కోర్టుకు వెళ్లారు. ఈ భూమి 2012లో గ్రామ కంఠంగా రెవెన్యూ రికార్డులో నమోదయింది. ఈ క్రమంలో వివాదాస్పద స్థలంలో పలువురు నిర్మాణాలు చేపట్టగా అఖిలపక్ష పార్టీల నాయకులు దీనిపై ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు శాంతి భద్రతకు ఆటంకం కలగకుండా నాయకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు మండలంలో భారీగా మోహరించడంతో భయాందోళనకర వాతావరణం నెలకొంది. మండల కేంద్రంతో పాటు కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి బయ్యారం, గార్ల, డోర్నకల్, మహబూబాబాద్, కురవి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

ఈ సందర్భంగా ఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. సీఎంసీ స్థలాన్ని కబ్జా చేసి ఎటువంటి అనుమతులు అక్రమంగా కట్టడాలు నిర్మించడాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు. మండల కేంద్రంలో ఉన్న గ్రామానికి చెందిన స్థలంలో కొంతమంది స్వార్థపరులు అక్రమంగా గ్రామ పంచాయతీ నుంచి గాని, మండల రెవెన్యూ అధికారుల నుంచి కానీ, ఆర్ అండ్ బీ అధికారుల నుంచి గానీ ఎటువంటి అనుమతులు లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహించడం సరైంది కాదని, తక్షణమే ఆ నిర్మాణాలను నిలుపుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు జాతీయ రహదారి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్న క్రమంలో అక్రమ కట్టడాలు నిర్వహించకుండా అధికారులు చూడాలని కోరారు. చట్టపరంగా కోర్టు పరిధిలో ఈ సమస్య ఉందని, అయినా నిర్మాణాలు చేపట్టడం ఆక్షేపణీయమని తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బయ్యారం అభివృద్ధికి స్థానికంగా ఉన్న ప్రజలు, రాజకీయ పార్టీలు ఎంతో సహకరించాయని గుర్తుచేశారు. అటువంటి స్థితిలో నేడు గ్రామానికి చెందిన స్థలాన్ని కొంతమంది స్వార్థపరులు, అవకాశవాదులు చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని కాజేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సీఎంసీ స్థలం సాధించే వరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని, ఈ క్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడ తామని అఖిలపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు.

ముందస్తు అరెస్టులు సరికాదు



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని సిఎంసి స్థలం విషయంలో అఖిలపక్ష నాయకులు కార్యచరణ ప్రకటించగా అఖిలపక్ష నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమ అరెస్టులు చేసి వేరే మండలాల పోలీస్ స్టేషన్‌లకు తరలించడం సమంజసం కాదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అఖిలపక్ష నాయకుల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. అక్రమంగా అరెస్టు చేసిన అఖిలపక్ష నాయకులని బేషరతుగా విడుదల చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని అన్నారు. చట్టపరంగా సిఎంసి ల్యాండ్ గ్రామ ప్రజలకు చెందే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు. ప్రశాంతంగా ఉన్న బయ్యారం మండలంలో పోలీసు బలగాలు జిల్లా కేంద్రం నుండి భారీ ఎత్తున దిగి కబ్జా కోరులకు రక్షణ కల్పిస్తూ మండల కేంద్రంలో తిరుగుతూ ప్రజల్ని భయాందోళనలకు గురి చేసున్నట్టు ఆరోపించారు. పోలీసు వ్యవస్థ కూడా న్యాయ పరంగా పోరాడుతున్న అఖిలపక్షానికి సహకరించాలని అన్నారు. కబ్జా కోరులకు సహకరించొద్దని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జగన్, ఇర్పా మమతా రాజేష్, శ్రీను, మండల యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు రావూరి శరత్, కేస సందీప్, రాయల రాజేష్, రేపాకుల వెంకన్న, ఇస్లావత్ వీరన్న, కీర్తి ఉదయ్, రేఖ యాకన్న, నీలారపు సంపత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



రోగులకు సత్వర వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

వివిధ జబ్బులతో ఆస్పత్రికి వచ్చే రోగులకు సత్వర వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్‌సింగ్ ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వరల్డ్, క్యాన్సర్ బ్లాక్, డిఈఐసి, డిస్ట్రిక్ ఎర్లీఇంటర్ వెన్షన్ సెంటర్, శిశు సంజీవని ప్రత్యేక నవజాతి, శిశు చికిత్స వార్డ్, ఐసీయూలలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి అందుతున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి వార్డులో మందులు, కావాల్సిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున డాక్టర్లు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. అనంతరం మెడికల్ ల్యాబ్, ఫార్మసీ, ఇన్, అవుట్, పేషెంట్ రిజిస్టర్ తనిఖీ చేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

చెరువు కట్టపై పార్కు ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్న బంధం చెరువు కట్టపై పార్కు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని కంబాల చెరువు, కట్టను సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజల సౌకర్యార్థం, ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలతో సరదాగా గడపడానికి వీలుగా చెరువు కట్టపై, సుందరీకరణ పనులు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్కులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ డిఈ ఉపేందర్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీకేంద్రం, వసతి గృహాలను జెడ్పీ సీఈవో తనిఖీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాల, ఎస్సీ బాలికల వసతిగృహం, ఎస్సీ బాలుర వసతి గృహాలను బుధవారం జెడ్పీ సీఈఓ నర్మద ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. బొద్దుగొండ అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లల పోషకాహారం అందజేతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర, బాలికల హాస్టల్‌ను పరిశీలించారు. వసతి గృహాల్లో మౌలిక వసతుల పనులు, అదనపు అవసరాలు అడిగి తెలుసుకున్నారు. సీఈఓ వెంట ఎంపీడీవో వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ సునిత, వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల మెరుగుపర్చాడానికే

- మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక 18వ వార్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం కోసం సబ్బులు, నూనెలు యూనిఫామ్ ఇస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో కార్మికులందరికీ వైద్య పరీక్ష నిర్వహించి మందులు ఇచ్చినట్లు తెలిపారు వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, కౌన్సిలర్లు పోతురాజు రాజు, తాళ్లపల్లి జగన్, బోనగిరి గంగాధర్, డౌలాగర్ శంకర్ షేక్ ఖలీల్ కర్నూరపు గోపి, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ రమ్య, నితిన్ సూపర్వైజర్ పుష్పలీల పాల్గొన్నారు.

టీకాల నాణ్యత కోల్పోకుండా భద్రపరచాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

వ్యాధి నిరోధక టీకాల నాణ్యత కోల్పోకుండా భద్రపరచాలని వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ సూచించారు. బుధవారం మహబూబాబాద్ పరిధి కట్టెలమండె అంగన్‌వాడీ సబ్ సెంటర్ ఇందిరానగర్ కాలనీ యూపీహెచ్‌సీలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ను ఆయన పరిశీలించి మాట్లాడారు. వ్యాక్సిన్ ఎక్స్పైరీని, నాణ్యతను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పిల్లలకు, గర్భిణీలకు సకాలంలో టీకాలు వేయాలని సూచించారు. అలాగే కంకర బోర్డ్ స్కూలలో వంట గదిని పరిశీలించారు. అన్ని రకాల వస్తువులను పరిశీలించి వంట వారికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీందర్, ఏఎన్ఎం భవిత, లలిత, ఆశ, సరిత అంగన్‌వాడీ టీచర్ మాధవి, ప్రిన్సిపల్ కొట్టియా నాయక్ నాగముని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్య రంగంలో ఫార్మసిస్ట్ పాత్ర కీలకం

- ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్ రాజు

నవతెలంగాణ-తొర్రూరు

వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టు పాత్ర కీలకమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఫార్మసిస్టు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫార్మసిస్ట్ పారుపల్లి మహేశ్వర్ ను సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ నానాటికి పెరిగిపోతున్న వ్యాధులను దృష్టిలో ఉంచుకొని దానికి తగ్గట్లుగా మందులను తయారు చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమన్నారు. ఔషధాల తయారీ, వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించడం, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలను నిల్వ చేయడం, వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగ విధానం పట్ల అవగాహన కల్పించడం, తదితర విషయాల్లో ఫార్మసిస్టుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ రమేష్, డాక్టర్ శంకర్, డాక్టర్ మీరాజ్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అండర్ పాసులు నిర్మించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాద్ నియోజకవర్గంలో మహబూబాద్ నుండి కేసముద్రం వెళ్ళు రైల్వే లైన్ మధ్యలో ఉన్న గ్రామాలు అన్నారం, సర్వపురం గ్రామాల వద్ద రైల్వే అండర్ పాస్‌లు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అండర్‌పాస్‌లు నిర్మించాలని మహబూబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కోరారు. బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్ఎం భారతిశ్ కుమార్ జైన్‌ని మర్యాద పూర్వకంగా కలిసి అక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులు కష్టాలను వివరించారు. సానుకూలంగా స్పందించిన భారతీష్ కుమార్‌జైన్ సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామని హామీనిచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఆయనవెంట జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



జమిలి ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

జెమిలి ఎన్నికల విధానం దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. బుధవారం గుర్తూరు గ్రామంలో ఉమ్మ గాని యాకయ్య, మార్క సుధాకర్ అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభ జరిగింది. బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ జెమిలి ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. ఈ విధానం ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మోడి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత దేశం లాంటి అతి పెద్ద ప్రజాసామిక దేశంలో ఇది సాధ్యం కాదని అన్నారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు ఇప్పటివరకు జరగలేదని త్వరగా జనాభా, లెక్కలు కుల గనన, పూర్తి చేయాలన్నారు. డిల్లి సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటంలో రైతులకిచ్చిన హామీలను మోడి ప్రభుత్వం నేటికి అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చే యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి యా కూబ్, గుర్తూరు గ్రామ కార్యదర్శి గుద్దేటి సాయిమల్లు, కొమ్మనబోయిన యాకయ్యా, పెరుమాండ్ల మధు బాబు, కుమారస్వామి, శంకరాచారి, గుర్రం సారయ్య, రంగారావు, రవి , యాకయ్య, రామకృష్ణ, సత్యం, సోమన్న, రాయపురం యాకయ్య వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి : బీఎస్పీ

నవతెలంగాణ- తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధితో పాటు మండలంలో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే నిరుపేదలకు పంపిణీ చేయాలని బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు వేల్పుగొండ కుమారస్వామి అన్నారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ నరసయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 250 డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. గుర్తూరు గ్రామంలోని 40, మాటేడు గ్రామంలో ని 50 డబుల్ బెడ్ రూమ్స్, జమస్తాపురంలోని 40 డబుల్ బెడ్ రూమ్స్ అసంపూర్తిగా నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టి ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. లేని పక్షంలో తొర్రూర్ మండల కేంద్రంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింత గణేష్, కార్యదర్శి మల్లికార్జున్, మండల నాయకులు ఈదునూరి శ్రీకాంత్, మంగళపల్లి శ్రీకాంత్,మహిందేర్ , రాజ్ కుమార్,మందుల చిన్న తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టియు)

నవతెలంగాణ-మహబూబాబాద్

హమాలి కార్మికులకు ఉపాధితో కూడిన సమగ్ర చట్టం చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ మండలం కంబాల పల్లి గ్రామంలో హమాలీలతో గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా హమాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పర్వత కోటేష్ మాట్లాడుతూ. నిత్యం బరువులు మోసే హమాలీలకు ఎలాంటి పని భద్రత,సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరోజు హమాలీ లు సమ్మె చేస్తే ప్రజాజీవనం స్తంభించి పోతుందని అన్నారు. హమాలీ కార్మికులకు కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ,గ్రాట్యూ టీ, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈనెల 30 న హైదరాబాదులో జరిగే మహాధర్నకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హమాలి కార్మికులు నీలం భద్రయ్య హుస్సేన్ శ్రీరాములు యుగంధర్ సత్యం వెంకన్న ప్రవీణ ప్రదీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు రవి

నవతెలంగాణ-తొర్రూరు

ఎన్నో పోరాటాలతో కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్స్ పేరుతో రద్దుకు కుట్ర చేస్తున్నారని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవిలి అన్నారు. రాష్ట్రంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన పిలుపులో భాగంగా బుధవారం తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ ప్రతులను దద్దం చేశారు. 2021 సెప్టెంబర్ 22 న భారత పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించటం దేశ చరిత్రలో చీకటి రోజని రవి అన్నారు. ఇప్పటికే దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కొట్లాదిమంది కార్మికులకు కనీస స్థాయిలో హక్కులు అమలు కాని పరిస్థితి నెలకొంది అన్నారు. నూతన లేబర్ కోడ్‌ల అమలుతో కార్మిక సంక్షేమం, ఉపాధి, భద్రత గాలిలో దీపంలా మారు తాయన్నారు. పని గంటల పెంపు, సెలవు రద్దులతో శ్రమ దోపిడికి గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నూతన లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకొని కార్మిక ప్రయోజనాలను కాపాడే విధంగా చట్టాల రూపకల్పన చేయకపోతే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్, అర్వపల్లి వెంకన్న, రాములు, నవీన్, మల్లేష్, వెంకన్న, రామస్వామి, రాజు, రమేష్, వెంకటమ్మ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలతో పార్టి నిబలోపేతం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కార్య వర్గ సభ్యులు అల్వాల వీరయ్య

నవతెలంగాణ -మరిపెడ



ప్రజా ఉద్యమాలతో పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. మరిపెడ మండలం గుండెపూడిలో పార్టీ గ్రామ శాఖ మహా సభ కమిటీ శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్ అధ్యక్షతన గ్రామ శాఖ మహా సభ జరిగింది. వీరయ్య హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్షాలకు ఆదరణ ల భిస్తుందని, కమ్యూనిస్టు దేశాలైన చైనా, క్యూబా, వియత్నం, ఉత్తర కొరియా,లావోస్, శ్రీలంక దేశాల లో ప్రజలు ఇబ్బందులు లేకుండా కమ్యూనిస్టుల వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ఇలాంటి అమెరికా దేశాల్లో సామ్రాజ్యవాదవ్యతిరేకఉద్యమాలు సాగుతున్నాయని, దేశంలో మతోన్మాద రాజకీయాలు పెరుగుతున్నాయని అన్నారు. వాటికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు వస్తున్నాయన్నారు . రానున్న ఐదు రాష్ట్రాలు ఎన్నికల్లో బీజేపీ ఓటమి తప్పదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆరు హామీలు, మూడు గ్రూపులుగా ఉందని,హామీల అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం కనబడుతుందన్నారు. ఈ రాజకీయ నేపథ్యంలో భవిష్యత్తు వామపక్షాలదేని, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసి పోరాటాలు నిర్వహిస్తే సీపీఐ(ఎం)కు తిరుగులేని శక్తిగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా పార్టీ మండల కార్యదర్శి గండి వీరన్న మాట్లాడుతూ స్థానికంగా ప్రజా ఉద్యమాలు చేయడం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని, ఆ దిశగా కార్యకర్తలు సాగాలని, ఐక్యంగా ముందుకు పోతే తిరుగులేని శక్తిగా కమ్యూనిస్టు పార్టీ తయారవుతారన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా మధుసూదన్







సీపీఐ(ఎం) గుండెపూడి గ్రామ కార్యదర్శిగా గుండగాని మధుసూదన్ రెండవసారి ఎన్నిక య్యారు. శాఖ కార్యదర్శిలుగా బోడపట్ల రాజశేఖర్ మొదటిసారిగా ఎన్నికగా, షేక్ షరీఫ్‌ను రెండవసారి ఎన్నుకున్నారు, నూతనంగా గ్రామ సహాయ కార్య దర్శిగా భయ్య సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. మరికొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్ను కున్నారు.

సత్యనారాయణపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ పునర్ ప్రారంభం

నవతెలంగాణ-గార్ల



మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో గతంలో నిర్మించి అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషనును పునఃప్రారంభం చేసినట్లు ఎఈ మహేందర్ బాబు తెలిపారు. గతంలో నిర్మాణం చేపట్టిన సబ్ స్టేషను ప్రారంభం చేసినప్పటికీ స్థానిక పరిస్థితుల కారణంగా విద్యుత్ సరఫరా ను అందించ లేదని, సబ్ స్టేషన్‌ను ఇటీవల ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించి సంబంధిత ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లగా సీఎం ఆదేశాల మేరకు బుధవారం ఉన్నాతాధికారులు పునర్ ప్రారంభం చేశారు. వారం రోజుల లోగా పూర్తి స్థాయిలో మరమ్మత్తు పనులు పూర్తి చేసి విద్యుత్ సేవలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఈ కిషన్, ఎస్ఈ నరేష్, డీఈ విజయ్, ఏడిఈ రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉప్పెరగూడెం బీఆర్ఎస్ అధ్యక్షుడు మృతి

నివాళులర్పించిన మండల నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని ఉప్పరగూడెం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు నీలం సోమయ్య (70) గుండె పోటుతో మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పార్టీ నాయకులతో కలిసి, సోమయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సోమయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరి రావు, శ్రీరాం సుధీర్, దుంపల సమ్మయ్య, కనుకుంట్ల వెంకన్న, జ్ఞానేశ్వర చారి, వేముల రఘు, కాసాని హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులను నిరసిస్తూ రహదారిపై నిరసన

నవతెలంగాణ-బయ్యారం

సిఎంసి స్థలంలో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల పిలుపుమేరకు ర్యాలీ కార్యక్రమం చేపట్టడానికి పూనుకున్న నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహబూబాబాద్ - ఇల్లందు ప్రధాన రహదారి పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి స్థలాన్ని కాజేసే ద్రోహులాలకు మద్దతుగా బయ్యారంలో పోలీసు కాంతులు నిర్వహించారని అన్నారు. గ్రామ స్థల రక్షణ కోసం ప్రశాంతంగా అఖిలపక్షం తల పెట్టిన ర్యాలీని భగ్నం చేయడానికి జిల్లా మొత్తం నుండి పోలీసులను మోహరించి, జిల్లా యంత్రాంగం ఉదయం నుండే అఖిలపక్షం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి గార్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారని పేర్కొన్నారు. పోలీసుల చర్యను, ముందస్తు అరెస్టులను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్స్ అందజేయాలి : టీపీటీఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్స్ అందజేయాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గణపురం బిక్షపతి కోరారు బుధవారం ఆర్డీవో అలివేలుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ హౌస్ ఆఫ్ పార్లమెంట్-24 పోలింగ్ విధుల్లో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారని అన్నారు. వారు 12.05.2024 నుంచి 14.05.2024 వరకు విధుల్లో ఉన్నారని అన్నారు. పీఓలు రెండు రోజులు, ఓపిఓలు ఒక రోజు శిక్షణ పొందారని అన్నారు. తదనుగుణంగా పీఓలకు 5 రోజులు ఓపీఓలకు 4 రోజులకు డ్యూటీ సర్టిఫికెట్స్ ఇవ్వాల్సి ఉందన్నారు. పోలింగ్ సిబ్బందికి ఒక్కొక్కటిగా కాకుండా అందరికీ ఒకేసారి లిస్ట్ రూపంలో డ్యూటీ సర్టిఫికెట్స్ విడుదల చేయాలని కోరారు. దీని ప్రతిని మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సరెడ్డి రామలింగారెడ్డి నాయకులు రాచకొండ ఉపేందర్, కోడూరు శ్రీనివాస్, సజ్జనము వెంకటేశ్వర్లు, గునిగంటి శ్రీను, సోమ రవి, జి బాలచందర్ ,చిందం శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, ధనుంజయ నాయుడు, పి కరుణాకర్ పాల్గొన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్... : ఎన్ఎస్ఎస్

నవతెలంగాణ-తొర్రూరు

యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశం అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న దేశమని, ఈ అభివద్ధికి ప్రధాన కారణం యువశక్తని అన్నారు. దేశ జనాభాలో 45 శాతం మంది యువజనులే ఉన్నారని, ప్రపంచంలో ఏ దేశానికి కూడా ఇంత యువశక్తి లేదని, మన దేశ గతిని, భవిష్యత్తును అనుసంధానం చేయగల శక్తి యువతదే అని ఆయన అన్నారు. ప్రతిఒక్కరూ హక్కులు, చట్టాలపట్ల సరైన అవగాహన అలవర్చుకోవాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సన్మార్గంలో నడుస్తూ దేశ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని వాలంటీర్లకు సూచించారు. అనంతరం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సమత డిగ్రీ కళాశాల డైరెక్టర్ రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ వెంకన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్. రామకష్ణ, అధ్యాపకులు తండా హరీష్ తదితరులు పాల్గొన్నారు.



మంచినీళ్ల చెరువు రక్షణకు

యువత ముందడుగు

రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ ఏర్పాటు తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ - రాయపర్తి

కాకతీయుల కాలం నుంచి గ్రామస్తుల దాహార్తిని తీర్చుతూ.. వేల ఎకరాలకు సాగునీరును అందిస్తూ.. దిగువన ఉన్న చెరువులకు నీటిని అందజేస్తూ గ్రామానికి గుండెకాయల నిలుస్తున్న మంచినీళ్ల చెరువును శ్రీ సత్యనారాయణ స్వామి హచరీస్ కాలకూట విషంలా మారుస్తుండడంతో రాయపర్తి గ్రామ యువత చెరువును రక్షించుకోవడానికి ముందడుగు వేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంగడి ఆవరణలో సమావేశం నిర్వహించుకున్నారు. రాయపర్తి గ్రామం పరిరక్షణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదుపరి స్థానిక తహసీల్దార్ హచరీస్ నుండి వచ్చే వ్యర్థాలను నిర్మూలించి వారిపై చర్యలు తీసుకొని మంచి నీళ్ల చెరువును కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సమన్వయకర్తలు మాట్లాడుతూ.. శ్రీ సత్యనారా యణ స్వామి హచరీస్ యజమాన్యం డబ్బు పలుకుబడి గర్వంతో స్థానిక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. కోడి ఎరువు వర్షం నీటికి చుట్టుపక్క ఉన్న వ్యవసాయ భూముల్లోకి వెళ్లడంతో ఇదేంటని యాజమాన్యాన్ని అడగగా భూమి అమ్ము అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వివరించారు. 5 ఎకరాల్లో కోడి ఎరువు పోయడంతో కురుస్తున్న వర్షాలకు కుళ్లిపోయిన ఎరువు కుప్పలు తేప్పలుగా టేకుల కాలువ (ఒర్రె) నుండి చెరువులో కలుస్తుందని చెప్పారు. హచరీస్ వల్ల వచ్చే దుర్వాసన చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో ఊక్కిరు బిక్కిరి చేస్తుందని స్థానికులు వాపోతున్నారు. చుట్టుపక్కల రైతుల పరిస్థితి హచరీస్ ఓనర్ తీరుతో అధ్వానంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హచరీస్ నుండి వచ్చే కెమికల్ వాటర్ తో నీళ్లు పచ్చగా మారి చేప పిల్లలు చనిపోతున్నాయని ఆధారాలతో చూపారు. హచరీస్ ఓనర్ సా మాజిక బాధ్యత గల వ్యక్తిగ వ్యవహరించి పౌల్ట్రీ హచరీస్ ను స్వచ్ఛందంగా మూసివేయాలని కోరారు. సుమారు 80 మంది యువకులు పాల్గొన్నారు.

మా ఓనర్ ఉన్నాడు.. ఎవ్వరూ ఏం చేయలేరు

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ డిఈ కిరణ్ కుమార్ శ్రీ సత్యనారాయణ స్వామి హచరీస్ చుట్టుపక్క ప్రాంతాన్ని, మంచినీళ్ల చెరువును పరిశీలించడానికి వచ్చారు. డీఈ సమాచారంతో రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు పౌల్ట్రీ హచరీస్ వద్దకు వెళ్లారు. హచరీస్ నుండి వచ్చే కెమికల్ వాటర్ ను, కోళ్ల ఎరువు చెరువులోకి వెళ్లే తీరును డిఈకి వివరి స్తుండగా హచరీస్ సూపర్వైజర్ మా ఓనర్ ఉన్నాడు ఎవ్వరు వచ్చిన ఏం చేయలేరు అంటూ వ్యాఖ్యా నించాడని తెలిపారు. ఎనిమిది సంవత్సరాల నుండి ఇక్కడే ఉంటున్న మీ ఊర్లో వాళ్ళు మమ్ములను ఏం చేయలేరంటూ యువకులపై కోపద్రక్తులయ్యాడు అని చెప్పారు. నీటి కాలుష్యం, వాతావరణ కాలు ష్యంపై ఉన్నత అధికారులకు తెలియజేస్తారని ఈడి తెలిపారు.

సుమారు 50మంది బాలలు పనిలో..

శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హచరీస్‌లో బాలలతో పని చేపిస్తున్నారన్న సమాచారంతో చైల్డ్ లైన్ అధికారి దొమ్మటి రాజు బందం పౌల్ట్రీ హచరీస్ లోకి వెళ్ళాడు. గేటు వద్ద చైల్డ్ లైన్ వాహనాన్ని చూసిన సూపర్వైజర్ మైనర్ పిల్లలను అధికారులకు కనిపించకుండా దాచినట్లు స్థానికులు తెలిపారు. ఇందులో సుమారు 50 మంది మైనర్ బాల, బాలికలు పనిచేస్తున్నట్లు సమాచారం. దాచిన బాలలు ఎంతకు కనిపిం చకపోవడంతో చైల్డ్ లైన్ అధికారులు వెనుదిరిగి వెళ్లారు.

పీఆర్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ గూడూరు

గూడూరు మండల పిఆర్టియు నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది మండల అధ్యక్షులుగా ఎస్ రవిచంద్ర. ప్రధాన కార్యదర్శిగా మండల వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని జెడ్పిపిఎస్ బాలుర పాఠశాలలో మంగళవారం సాయంకాలం మండల అధ్యక్షులు ఊకే లక్ష్మయ్య అధ్యక్షతన 2021 - 2024 సంబంధించిన సర్వసభ్య సమావేశం జరిగింది. ఎన్నికల అధికారిగా కళ్లెం వెంకటరెడ్డి భూక్య రాంజీ పాల్గొన్నారు .ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా ఎస్ రవిచంద్ర, ప్రధాన కార్యదర్శిగా మండల వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులుగా వాంకుడోత్ గోపీనాథ్., మహిళా అధ్యక్షులుగా సిహెచ్ అనిత, మహిళా కార్యదర్శిగా గట్టు రజిత, కార్యదర్శులుగా గోపి,మనోహర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంకబద్రి నారాయణ. జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, మాజీ ఎంఈఓ చీర బిక్షపతి, గూడూరు మండల విద్యాధికారి రవికుమార్. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులుగా రేగూరి సుభాకర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పీఆర్టీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్షుడిగా రేగూరి సుబాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పిఆర్టియు, ఎమ్మెల్సీ శాసనమండలి ఫ్లోర్ లీడర్ శ్రీకుర రఘోత్తం రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్. నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా ఎన్నికల ప్రక్రియ చేపట్టారు. నూతన జిల్లా అధ్యక్షులుగా రేగూరి సుభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుసునపు కిరణ్ కుమార్ , జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని ప్రమాణస్వీకారం చేయించి, పత్రాలను అందజేసారు. జిల్లాలోని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల కార్యవర్గం రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

పెన్షన్ అక్రోష్ మార్చ్‌ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ నెల 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సాయింత్రం 4 గంటల 30 నిమిషాలకు నిర్వహించే పెన్షన్ ఆక్రోష్ ర్యాలీకి ఉద్యోగ ఉపాధ్యాయులు అదికంగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి అన్నారు. బుధవారం మహబూబాబాద్ కంకర బోడ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూని ఫైడ్ స్కీం విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పాత పెన్షన్ ను పునరుద్ధరిం చాలని కోరారు. టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. టీపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ డిఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూసపాటి నాగ ముని జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నాగరాజు జిల్లా ఉపాధ్యక్షుడు, ఎండీ రఫీక్,, టీఎస్ సీపీఎస్సీ మండల అధ్యక్షులు వీరన్న మమత ,శంకర్, శ్రీను, రాము,ధనుంజయ, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి జిల్లా భాద్యులు ఉపేందర్ పాల్గొన్నారు.

కొత్తగూడ :

జీఓ 25ను రద్దు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 26 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే పెన్షన్ అక్రోష్ మార్చ్‌ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా నాయ కులు బత్తుల శ్రీనివాస్ కోరారు. బుధవారం మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఉమ్మడి సమస్యల పరిస్కారం కోసం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు పి రాంచందర్, కె శ్రీను, సిహెచ్ పొట్టయ్య, జె శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జీఓ-25ను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట టీచర్లు తక్కువగా, టీచర్లు ఎక్కువగా ఉన్న చోట పిల్లలు తక్కువగా ఉన్నారని దీనిని సర్దుబాటు చేయాలనే పేరుతో విద్యాశాఖ జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలు అసంబద్ధంగా ఉన్నాయని, ఉన్న విద్యార్థులు కూడా వెళ్లిపోయేలా చేసి బడుల మూసివేతకు దోహదం చేసేలా ఉన్న జీఓ 25ను తక్షణమే ఉపసంహరించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కొత్త నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండ సైదులు పాషా, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో టిపిటి ఎఫ్, పిఆర్‌టియూ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో 11 మంది పిల్లలున్న చోట ఇద్దరు ఉపాధ్యాయులు, 60 మంది ఉన్న చోట కూడా ఇద్దరే ఉపాధ్యాయులను ఉంచాలని ఆదేశించడం సరికాదన్నారు. ఐదు తరగతులకు పద్దెనిమిది సబ్జెక్టులను ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారని అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో 40 మంది పిల్లలు దాటితే ముగ్గురు టీచర్లను ఇచ్చి ఇప్పుడు తొలగించడంలో ఆంతర్యమేంటన్నారు. ఎనిమిదేళ్ల క్రితం రూపొందించిన కాలం చెల్లిన నిబంధనలనే ఇప్పటికీ అమలు చేయజూడడం సరికాదని అన్నారు. మూసివేసిన బడులను తెరిపిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఉన్న బడులను మూసివేసే విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ సంపత్ రెడ్డి, ఉప్పలయ్య, చీకటి వెంకటరమ నర్సయ్య,విజయ్ మధుసుదన్, ప్రవీణ్ కుమార్,స్రవంతి,మల్లయ్య, చంద్రశేఖర్ సాయిలు లక్ష్మణ్ బిక్కు సంజీవ శేఖర్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల సమస్యలు పరిష్కరించండి : యూటీఎఫ్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ గురుకుల విద్యాలయాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దేశ సునీల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్యాలయాల బాబు కోసం టిఎస్ యుటిఎఫ్ గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకష్ణ మాట్లాడుతూ అశాస్త్రీయ పని వేళలు సవరించాలని, మెస్ ఛార్జీలను పెంచాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కేర్ టేకర్, వార్డెన్ పోస్టులు ప్రత్యేకంగా నియమించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతలు మినహాయించాలని, 317సమస్యలను పరిష్కరించాలని కోరారు. పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శి వెంకన్న, నాయకులు రఫీ, చైతన్య, యాకయ్య,రాయలు,శేఖర్,జనార్దన్, యాకూబ్, చిరంజీవి రాకేష్, లక్మయ్య రవీందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

వీఆర్ఏల వారసుల సంఘం

నవతెలంగాణ-నెల్లికుదురు

వీఆర్ఏల వారసుల వెంటనే నియమక ఉత్తర్వులను ప్రభుత్వం ఇవ్వాలని కోరినట్లు వీఆర్ఏల వారసుల సంఘం మండల అధ్యక్షుడు నాగుల అనిల్ కుమార్ తెలిపారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని తాసిల్దార్ కోడి చింతల రాజుకు వినతి పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో ఎన్నో ఏళ్ల నుండి పనులను చేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 81,85 జీవో ప్రకారం మొత్తం వీఆర్ఏలు 20555 మందిలో 16,758 మంది కి ఆర్డర్స్ ఇచ్చిందన్నారు. మిగిలిన 61 సంవత్సరాల పైబడిన 3797 వీఆర్ఏలకు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. దీంతో అయోమయంలో పడ్డారని ఆ కుటుంబాలు రోడ్డు మీద పడ్డట్టుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మిగిలిన వీఆర్ఏ వారసులంతా నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన వారే వీరిపై మానవతా దక్పథంతో న్యాయం చేసే విధంగా త్వరితగతిన నియామకాలు చేపట్టాలని కోరారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ ఏలకు విద్యార్హతలను బట్టి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు అజయ్ రాజు నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వసతుల లేమితో విద్యార్థులకు ఇబ్బందులు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి



నవతెలంగాణ-ములుగు

ఏటూరు నాగరం మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ హెల్పర్ జిల్లా అధికారి లక్ష్మణ్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ ఏటూర్నాగారం మండల కేంద్రంలో విద్యార్థులు రాత్రిసమయంలో ఇష్టానుసారంగా తిరుగుతున్నారని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా వార్డనే భరించాలన్నారు.వెంటనే పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా రెగ్యులర్గా వార్డెన్ వస్తున్నారో లేదో అని విచారణ జరిపి ఆ వార్డెన్పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రంజిత్, కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పులిచర్మం విక్రయదారుడి అరెస్ట్



నవతెలంగాణ-వాజేడు

ఛత్తీస్గడ్ రాష్ట్రం నుండి తెలంగాణలోకి చిరుత పులి చర్మం విక్రయించుటకు వెళ్తున్న వ్యక్తిని పోలీస్, ఫారెస్ట్ శాఖల అధికారులు ఉమ్మడిగా సరిహద్దు ప్రాంతం చంద్రుపట్ల గ్రామ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాలపట్నం తహసిల్ ఉల్లూరు గ్రామంకి చెందిన జాడీ మహేందర్ పులి చర్మాన్ని తెలంగాణలో విక్రయించుటకు తీసుకు వస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామ సమీపంలో వెంకటాపురం సిఐ బండారి కుమార్, పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్, ఎఫ్ఆర్ఓ చంద్రమౌళి తన సిబ్బందితో కలిసి ఉమ్మడి శాఖల ఆధ్వర్యంలో నిఘా పెట్టి, ద్విచక్ర వాహనంపై పులి చర్మాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, అనుమానితుడు పులి చర్మాన్ని విక్రయించడానికి తెలంగాణకు వచ్చినట్లుగా అంగీకరించగా, అనుమానితుడి వద్ద నుండి చిరుతపులిచర్మం, ద్విచక్రవాహనం,సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం అటవీ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

దుర్వాసన, దోమలకు నిలయాలుగా డ్రైనేజీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో నిర్మించిన డ్రైనేజీలు దోమలకు నిలయాలుగా దుర్వాసన మురుగుతో ప్రజల ఆరోగ్యానికి శాపంగా మారాయని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జవహర్ రెడ్డికి మరియు ఎంపీవో శరత్ బాబు కు ఈ మేరకు వినతి పత్రాన్ని అజయ్ కుమార్ అందించారు. అనంతరం అజయ్కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో గత ఏడాది 13, 14 వ వార్డులలో డ్రైనేజీలను అస్తవ్యస్తంగా నిర్మించడంతో నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు ఈ విషయంలో శ్రద్ధ కనబరిచి నిర్మాణాలను మరో మారు పరిశీలించి ప్రజలకు సమస్యగా లేకుండా చేయాలని సంబంధిత ఇంజనీర్లు, అధికారులపై చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

ఎంఈఓగా పొదెం మేనక



నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న పొదెంమేనక ఇంచార్జి ఎంఈఓగా బుధవారం అదనపు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్సి కార్యాల సిబ్బంది, పీఆర్టీయు, యూటీఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పలువురు ఉపాధ్యాయులు ఎంఈఓ ను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పేద విద్యార్థులకు మెరుగైన విద్యఅందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టి యు మండల అధ్యక్షుడు చందా భద్రయ్య, ప్రధాన కార్యదర్శి మధ్యన నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు గుండు పురుషోత్తం, జాటోత్ సురేష్నాయక్ , ఎన్.రాంబాబు, విష్ణుమూర్తి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారక్క సెంట్రల్ వర్సిటీలో స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలోని సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఎస్ఎస్సిటియూ) బీఏ ఆనర్స్ ప్రోగ్రాం లో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడుచున్నవని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పోరిక తుకారాం బుదవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ స్పెషలైజేషన్, ఎకనామిక్స్ స్పెషలైజేషన్ వర్సిటీ నిర్వహించే కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్లు ఇవ్వబడునని, ఆసక్తిగలవారు నోటిఫికేషన్లో తెలిపిన గూగుల్ఫారమ్ నింపి సబ్మిట్ చేయవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ వర్సిటీకి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (యుఓహెచ్) మెంటార్వర్శిటీగా వ్యవహరిస్తోందనీ యూఓహెచ్ వెబ్సైట్లో వివరాలు చూడవచ్చునన్నారు. అర్హత ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలనీ, జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరని, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు పాసైతేచాలని తెలిపారు. సీయూఈటీ యూజీ 2024 అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుందనీ,ఇంకా సీట్లు మిగిలిన పక్షంలో అకడమిక్ మెరిట్ ఆధారంగా అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు అక్టోబరు 3న ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని, 10 వ తరగతి, పన్నెండో తరగతి సర్టిఫికెట్లు, టీసీ, అభ్యర్థి ఫోటో, దరఖాస్తు కాపిలతో యూత్ ట్రెయినింగ్ సెంటర్, వైటీసీ బిల్డింగ్, జాకారం గ్రామం, ములుగు జిల్లా.వెబ్ సైట్: **http://acad.uohyd.ac.in** సమాచారం కొరకు డాక్టర్ వి.వంశీకష్ణారెడ్డి, ఓఎస్డి సెల్ నెంబర్ 82804 68530 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

దళితబంధు నిధుల విడుదలపై చొరవ చూపండి

నవతెలంగాణ-ములుగు

దళిత బంధు నిధుల విడుదలపై చొరవ చూపండనీ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బుధవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడత దళిత బంధు నిధులు ప్రస్తుతం విడుదలై జిల్లాల కలెక్టర్ల అకౌంట్లో ఉన్నాయని దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రెండో విడత దళిత బంధు లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని పొన్నం ప్రభాకర్ని కోరారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మంత్రి పున్నం ప్రభాకర్ ఖచ్చితంగా న్యాయమైన కోరికను ప్రభుత్వం దష్టికి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దష్టికి భట్టి విక్రమార్క దష్టికి తీసుకెళ్లి త్వరలోనే నిధుల విడుదలకు ప్రయత్నం వారికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్, రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, రాష్ట్ర సలహాదారు కావేరి చిన్నికష్ణ రాష్ట్ర సలహాదారు దివిటి బాల నర్సు, రాష్ట్ర కమిటీ నాయకులు కొలుగూరి సురేష్, కొలుగూరి నరేష్, ఇనుగాల బిక్షపతి, అంబాల కుమార్, దాసరపు శ్రీనివాస్, పాత రాజేష్, బోయిని మధు, తిరుమల దేవదాసు, మాతంగి రజనీకాంత్, వివిధ మండలాల నియోజకవర్గాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-ములుగు

నర్సక్కపల్లె (పరకాల) సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో పదవతరగతి 1998-1999లో చదువుకున్న పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవాల పురస్కరించుకొని ఆత్మీయ సమ్మేళనంను బుధవారం ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని బండారుపల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ భవనంలో వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వినోద, ఉపేంద్ర, అరుణ, వాణి, సునీత,శైలజ, సునీత, లత, నూజహాన్, రేణుక, కళ్యాణి, శ్రీమతి, కవిత, మొత్తం 60 మంది, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరితమైన మెసేజ్లను నమ్మొద్దు

వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కలెక్టర్ దివాకరటిఎస్ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్బుక్లో నకిలీ ఖాతా సష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ దివాకర టిఎస్. మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ 998886747021 ఉజ్బెకిస్తాన్ నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్పే చేసి, స్క్రీన్షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్లు పంపించారు.దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర టిఎస్. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనదనీ, దయచేసి జవాబు ఇవ్వకండి, వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టిఎస్. ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

ప్రజలకు శుద్ధి చేసిన మంచి నీటిని అందించాలి



- అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించేందుకు సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, కలుషితమైన మంచినీటిని అందించిన పక్షంలో పలు రకాల వ్యాధులబారిన పడవలసి వస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణఅభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ దివాకర్టిఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, డిఎఫ్ఓ రాహుల్కిషన్జాదవ్లతో కలిసి మంత్రి సీతక్క గ్రామీణ మంచినీటి సహాయకులు, నీటి నాణ్యత, పరిరక్షణ అనే శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మంచినీటి సరఫరాలోఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నేటి నుండి నాలుగు రోజులపాటు జరిగే ఈశిక్షణా కార్యక్రమంలో సంబంధిత శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ మంచినీటి శాఖ అధికారులు నిత్యం గ్రామాలలో పర్యటిస్తూ నీటి సరఫరా పై దష్టి సారించాలని, పైపులైలను పరిశీలించి నీటిని సరఫరా చేయాలని సూచించారు. కలుషితమైన నీటిని సేవించడం వలన అనేక గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, మూత్రపిండాలు చెడిపోవడం, క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరా విషయంపై ఎలాంటి ఆరోపణలు వచ్చిన సంబంధిత అధికారులు వెంటనే పత్రికాముఖంగా వివరణ ఇవ్వాలని, కొందరు కావాలనే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. మానవునికి గాలిఎంత అవసరమో శుద్ధమైన మంచినీటిని సేవించడం అంత అవసరమని ఈ విషయాన్ని దష్టిలో ఉంచుకొని అధికారులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం మంచినీటి కోసం విడుదల చేస్తున్న ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చూసుకోవాలని, నామమాత్రంగా నిరక్ష్యంగా పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ, గంగారం మండలాలకు మంచినీటి సరఫరా చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని, జిల్లాలోని కొన్ని మండలాల్లో సైతం పనులు పూర్తి చేసి నీటిని అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్జీ, సంపత్రావు (ఇన్చార్జి), ఆర్డబ్ల్యుఎస్ ఈ మల్లేశం, ఈఈ మాణిక్యం, డి ఈ సునిత, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ములుగు, వెంకటాపూర్ మండలంలోని గ్రామాల మంచి నీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి





- ఐలమ్మ విగ్రహావిష్కరణలో మంత్రి సీతక్క
- ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం
- శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

పోరాట వీరవనిత చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు .మండల కేంద్రంలో బుధవారం వై జంక్షన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంత్రి సీతక్క శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్యలు పాల్గొని ప్రారంభించారు. అనంతరం రజక సంఘం అధ్యక్షులు లాలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క, సారయ్యలు మాట్లాడారు. ముందుగా సీతక్క మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను బానిస సంకెల నుండి విముక్తి కలిగించడానికి చాకలి ఐలమ్మ పోరాటం సాగిందన్నారు. ఐలమ్మ కొమరంభీంలు గడీల పాలన విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులని పేర్కొన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం 19 48 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అప్పుడు నిజాం పాలన సాగేదన్నారు తెలంగాణ మాత్రం ప్రత్యేక రాష్ట్రంగా ఉండేదని ఇంకా భారతదేశంలో విలీనం కాలేదన్నారు. తెలంగాణకు కూడా స్వేచ్ఛ స్వాతంత్రం కావాలని చాకలి ఐలమ్మకు ఉద్యమాన్ని లేపారు అన్నారు. నిజాం ప్రభుత్వ%శీ% ఐలమ్మ భూమిని ఆక్రమించిన భయపడకుండా వారిని ఎదిరించిందన్నారు. ఎందరో మహానుభావులు ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నిజాం పాలనను నిజాం నవాబులను పారదోలారన్నారు .సీఎం రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ పోరాటాన్ని గుర్తించి ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఎంతో చరిత్ర కలిగిన కోటి ఉమెన్స్ కాలేజీకి ఆమె పేరు పెట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు .అదేవిధంగా హ్యాండ్లూమ్ యూనివర్సిటీకి కొండ బాపూజీ పేరు పెట్టడం జరిగిందన్నారు. కేవలం పదవులకే శాశ్వతం కాకుండా పోరాట కుటుంబాలకు గుర్తింపు ఇవ్వాలని ఉద్దేశంతో మన రాష్ట్ర సీఎం ఐలమ్మ మనవరాలు కూడా మహిళా కమిషన్లో మెంబర్ గా చేర్చడం జరిగిందన్నారు. అనంతరం వక్తలు మాట్లాడిన 102 జీవోను కూడా వెలుగులోకి తెచ్చి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ఐక్యత ఉంటేనే ఏదైనా సాధించగలం : ఎమ్మెల్సీ సారయ్య

మనలో ఐక్యత ఉంటేనే ఏదైనా సాధించగలమని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రైతాంగ పోరాటం మొదలైంది అన్నారు. కేవలం చాకలి వారి కోసమే ఐలమ్మ పోరాటం చేయలేదన్నారు. ఎందరో కూలీలు నవాబుల పాలనలో బానిసలుగా బతుకుతుంటే చూడలేక ఐలమ్మ కర్రను ఆయుధంగా చేసుకొని ఉద్యమానికి నడుము కట్టిందన్నారు. నవాబులకు ఎదురు తిరిగి పోరాడిందన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన ప్రజలందరూ సంఘాలుగా ఏర్పడి నవాబులను పారిపోయే విధంగా చేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి చాకలి ఐలమ్మ పేరు చెప్పగానే ఆమెను పోరాటాన్ని గుర్తించి విశ్వవిద్యాలయానికి పేరు పెట్టడం జరిగిందన్నారు. అనంతరం వేదికపై ఉన్న వక్తలు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఓఎస్డి మహేష్తోపాటు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పర్వతాల లాలయ్య, రజక సంఘం సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దాపురం కుమారస్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ దురిశెట్టి చంద్రమౌళి, రాష్ట్ర సంఘాల నాయకులు నందం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇరుసవడ్ల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వావిలాలస్వామి, మాజీ జెడ్పిటిసి చందుతో పాటు ఆయా మండలాలకు చెందిన రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) లక్ష్యం

సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

స్థానికంగా ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యమని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో కొండ్రెడ్డి చెన్నారెడ్డి కళ్యాణ మండపంలో సీతారాం ఏచూరి ప్రాంగణంలో సీపీఐ(ఎం)పసర గ్రామ మహాసభ సమావేశం జిట్టబోయిన రమేష్ సంకినేని రాజేశ్వరిల అధ్యక్షతన జరిగింది. ముందుగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అంబాలపోశాలు జెండా ఆవిష్కరించి అమరవీరులకు లాల్ సలాం తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి నాగరాజు నివేదిక చదివి వినిపించారు. ఈ మహా సమావేశానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రధానంగా గ్రామంలో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్య లను స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో రక్షిత త్రాగునీటిని ప్రజలకు సిపిఎం పార్టీ అందిస్తే తర్వాత వచ్చిన పంచాయతీ సర్పంచ్ దాన్ని పూర్తిగా కాలరాశి ఆచరణలో పెట్టకుండా తొలగించడం జరిగిందన్నారు. మండలంలోని ఇతర పంచాయతీలను పోల్చుకుంటే జనాభా ప్రతిపాదికన జరగవలసిన అభివృద్ధి జరగకపోవడానికి కారణం ఎవరు అనేది ప్రజలకు తెలుసన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా ఆరోగ్యం కుంటుపడి ప్రజలు విష జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం పార్టీ ప్రశ్నించడమే కాకుండా అందుకు అవసరమైన సహకారం అందించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల డ్రైనేజీ వ్యవస్థ అంతా చిన్న విన్నపం అయిందని అంతా బురద భయం అయి వీధులు నడవడానికి వీలు లేని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఇతర పంచాయతీలలో రహదారులన్నీ సిసి రహదారులుగా మారుతుంటే అవసరాలు ఎందుకు వెనుకబడి ఉన్నాము అనే ప్రశ్న ఉత్పన్నం కావాలని అందుకు సమాధానం పనిచేసేవారు లేనందు వల్లే అభివృద్ధి ఆగిపోయిందనేది సత్యమని అన్నారు. ఇప్పటికైనా రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక లలో పనిచేసే వారిని అభివద్ధి కోరుకునే వారినీ ఆదరించాలని సభాముఖంగా కోరుకుంటున్నారని అన్నారు. 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన కాలిని తప్ప ఇప్పటివరకు ప్రభుత్వం ఇండ్లు గాని ఇండ్ల స్థలాలు కానీ ఇవ్వలేదని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు పిల్లలు పెరిగి పెద్దవారై పెళ్లిళ్లు చేసుకుని పిల్లాపాపలతో అప్పటి ఇళ్లల్లోనే కాపురాలు చేస్తున్నారని అన్నారు. అధికారం చేతిలో ఉన్న ప్రభుత్వాలు ఇప్పటివరకు ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కరించకపోవడం దురదష్టకరమని అన్నారు. ప్రభుత్వ భూములు ఉన్న సమస్యను పట్టించుకోకుండా ఓట్లకే పరిమితం అయ్యారని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో 570 మందికి నివాస స్థలాలను పంచడం జరిగిందని వీరికి పక్కా ఇల్లు స్థలాలకు పట్టాలు వచ్చేవరకు ఈ ఉద్యమం ఆగదని మరింత ముందుకు సాగుతుందని అన్నారు. పసర గ్రామ విచిన్నానికి కారకులు ఎవరు ఎవరి అసమర్థత వల్ల ఈ పరిస్థితి దాపురించింది ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పై ముందు ముందు కూడా అనేక ప్రజా సమస్యలపై పరిష్కారం కొరకై అలుపెరుగని పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి తీగల ఆగి రెడ్డి,

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్లా చిట్టిబాబు, బి రెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, గొంది రాజేష్, అంబాల పోశాలు, సోమల్లారెడ్డి రెడ్డి పురుషోత్తం రెడ్డి, యానాల ధర్మారెడ్డి సామచంద్రారెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి, పల్లపు రాజు, అంబాల మురళి, పిట్టల అరుణ్, కందుల రాజేశ్వరి, కారం రజిత మంచాల కవిత, సువర్ణ, పాయం శారద లు పాల్గొన్నారు.

కాంగ్రెస్తోనే మహిళల ఆర్థిక అభివృద్ధి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి



నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్తోనే మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షురాలు రేగ కళ్యాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో మహిళల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి హాజరై మాట్లాడారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అని, కావున ప్రతి ఒక్క మహిళా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు చేసు కోవాలని కోరారు. ప్రతి ఒక్క మహిళను ఆర్థికంగా అభివద్ధి చేయాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని, కాంగ్రెస్ పార్టీ వచ్చిన నెలలోపే మహిళకు ఉచిత బస్ప్రయాణం, గహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు తక్కువ వడ్డీతో డ్వాక్రా రుణాలు అందిస్తున్నది అని, రాబోవు కాలంలో కూడా మహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2500లు అందించి మహిళలను అభివృద్ధి చేస్తుందని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు కట్టిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యమే మహిళా సాధికారత అని అన్నారు. మహిళల అభివద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్లో ప్రతి ఒక్క మహిళ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. కావున మహిళలు అందరూ కూడా కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వ నమోదు చేసుకుని మహిళా అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ మహిళా నాయకులు అందరూ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క



నవతెలంగాణ-ములుగు

వసతిగృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డ గిరిజనసంక్షేమ బాలికల వసతిగృహంను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో మాట్లాడి వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగారు. మంచి విద్యను అభ్యసించాలని సూచించారు. భోజనం ఎలా వుంది, అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని వార్డెను అడిగారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ విద్యార్థినిలతో కలసి అల్పాహారం చేశారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం నాణ్యతను పరిశీలించెందుకు విద్యార్థులతో పాటు కింద కూర్చొని వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. హాస్టల్లో ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును (డైనింగ్ హాల్) నిర్మిస్తే విద్యార్థినిలు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని దసరా సెలవుల్లో షెడ్ నిర్మించాలని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి ప్రక్కనున్న షెడ్యూల్ కులముల బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు.

ఇంకనూ ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ దేశిరాం, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి బానోత్ లక్ష్మణ్, డివి హెచ్ఓ కొమురయ్య, డిడబ్ల్యుఓ ఇంచార్జీ శిరీష, డిపిఓ దేవ్ రాజ్, ఎంపిడిఓ రామకష్ణ, తహసిల్దార్ విజయ భాస్కర్, ఐటిడిఏ ఓఎస్ఓ రాజ్ కుమార్, ఎంపిఓ రహీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయండి

మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అంబాల మురళి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్ర ను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో మాదిగ జేఏసీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళి మాట్లాడుతూ మేలుకొలుపు యాత్రకు రాష్ట్రంలోని మాదిగలు నీరాజనం పడుతున్నారని అన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీలలో అన్ని కులాలకు సమన్యాయం అందేలా కులగనణ చేపట్టి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జిల్లాలను యూనిట్ గా తీసుకొని వర్గీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అక్టోబర్ 1న మధ్యాహ్నం రెండు గంటలకు ములుగు లో జరిగే మాదిగల మేలుకొలుపు యాత్రను జిల్లాలోని మాదిగ యువత విద్యార్థులు ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మేలుకొలుపు యాత్ర కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా నాయకులు ఈరెల్లి ప్రదీప్, యాసం రమేష్, యాసంశ్రీను, నాయకులు తోకల అంజి, కారపాటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల చిరంజీవి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-తాడ్వాయి

ఆదివాసీల అభ్యున్నతికి ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పుల చిరంజీవి అందించిన సేవలు మరువలేనివని, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ లు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పులచిరంజీవి అనారోగ్యంతో మృతిచెందగా వారి దశదినకర్మ హాజరై వారి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు. అనంతరం తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభలో మాట్లాడుతూ ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పుల చిరంజీవి విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి రంగాల్లో ఆదివాసులకు జరిగే అన్యాయాలను చూసి తట్టుకోలేకపోయి 9తెగలను కలుపుకొని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఆదివాసీల గొంతుక నిలబడి ఆదివాసీల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేశారని ఆయన సేవలను కొనియాడారు. నేటి రాజకీయాలను శాసించే ఆదివాసి నాయకులను తయారు చేసిన ఘనత చిరంజీవికి దక్కుతుందని వివరించారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, కోరగట్ల లక్ష్మణరావు, పాయం కోటేశ్వరరావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోకాల వెంకటేష్, చంద మహేష్, తాటి మహేష్, కొప్పుల జగన్, శోభన్, ఆదివాసి నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లిలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన మంచినీళ్ళ సత్తమ్మ కుటుంబాన్ని రెయిన్బో యూత్ సభ్యులు బుధవారం పరామర్శించి 25 కేజీ ల బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అంకం రాజు, బోగం అనూప్, అక్తర్, తరుణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

నూతన ఎంఈఓ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్

బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో నూతన ఎంఈఓ గా లో ఎండి.పర్వేజ్ బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా ఎంఆర్సి స్టాఫ్, పిఆర్టియు టిఎస్‌మండలశాఖ బాధ్యులు కలసి అభినందనలు తెలుపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షులు కే. సీతా రామయ్య, ప్రధాన కార్యదర్శి యు.రామారావు, మండల శాఖ అసోసియేట్ అధ్య క్షులు వెంకటేశ్వర్లు, భాస్కర్, రాష్ట్ర బాధ్యులు సదానందం, పెద్దిరెడ్డి, ఉపాధ్యా యులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మూరిపై అసత్య ఆరోపణ తగదు

నవతెలంగాణ-బచ్చన్నపేట

డిసిసి అధ్యక్షులు కొమ్మురి పై అసత్య ఆరోపణ తగదని జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని,ఆరోపణలుచేస్తే ఎంతటి వారైనా పార్టీ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వేముల వెంకట్ గౌడ్, నీల రమేష్ , జ్యోతి భాస్కర్, నరేష్, మహేందర్,కర్రె నరేష్ లు పాల్గొన్నారు.

డిజిటల్ సభ్యత్వ నమోదులో ముందుంచాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదులో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గాన్ని ముందుంచాలని ఆపార్టీ మహిళా విభాగం శ్రేణులు సిద్ధమయ్యారు. ఈక్రమంలో బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆదేశానుసారం అపార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదుకు విశేషస్పందన లభిస్తుందని అన్నారు. ప్రతీ కార్యకర్త సభ్యత్వాన్ని పొందాలని సూచించారు. జిల్లాలోనే మహిళా కాంగ్రెస్ సభ్యత్వం అత్యధికంగా చేపట్టి, ముందంజలో ఉంచుతామని తెలిపారు. దేశంలో మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నా, బీజేపీ ఏమాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఏలాంటి విబేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలను సమన్యాయంతో ఆదరిస్తున్న కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని అన్నారు. మహిళా కాంగ్రెస్ ఆన్ లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వడ్లూరి మౌనిక, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాజుల రజిని, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ, మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, యామిని, శోభ, తాడగోని సుప్రియ, కొంతం కొమురమ్మ, నారగోని సరిత, కొయ్యడ గట్టమ్మ, గడ్డం స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓగా అదనపు బాధ్యతలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని ఛాగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న జి. కొమురయ్య నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కమిటీ బాధ్యులతో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంపత్, రమేష్, రఘుజీ, ఎం.పూర్ణచందర్, రాము, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పరకాల

భారతీయ జన సంఘ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిపురస్కరించుకొని బిజెపి పట్టణ అధ్యక్షులు బిక్షపతి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, నాయకులు గురు ప్రసాద్, ఆర్పి జయంతి లాల్ ,సతీష్ కుమార్, నిరంజన్, పురుషోత్తంపాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం

నవతెలంగాణ-కొడకండ్ల

టిపిటిఎఫ్ నూతన మండల కార్యవర్గం బుధవారం టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బంధారపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పసునూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల రామనాథ్ ప్రధాన కార్యదర్శిగా ఉత్తేపు వెంకన్న కార్యదర్శిలుగా బుక్క ప్రవీణ్ కుమార్ శ్వేత పురుషోత్తం తో పాటు మరో 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ టి పి టి ఎఫ్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై న పి ఆర్ టి య సభ్యుడు దోర్నాం ప్రభాకర్ తన సభ్యత్వానికి రాజీనామా చేసి టి పి టి ఎఫ్ కార్యవర్గంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-కొడకండ్ల



కొడకండ్ల ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన చింత రాజును కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధారావత్ రాజే ష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో సబ్జెక్ట్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన లీడ్ స్కూల్స్ వారి సెలబస్ తో నడపబడుచున్న మా పాఠశాలలో బుదవారం ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులచే సబ్జెక్ట్ ఎగ్జిబిట్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల పేరెంట్స్, విద్యా నిపుణులు విచ్చేసి విద్యార్థుల ప్రతిభను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యారవ కవితా రెడ్డి, పాఠశాల డైరెక్టర్స్ సాని కొమ్ము వెంకటప్ప రెడ్డి, బొల్లం రవి,, కందాల రమేష్, ఏళ్ల మధుసూదన్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

భూముల కబ్జాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ యూనివర్సిటీల భూముల కబ్జాలకు వ్యతిరేకంగా పోరాడుతాం డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ వద్ద డీఎస్ఏ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రావణ్, రాష్ట్ర కన్వీనర్ మున్నా గణేష్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ రాష్ట్ర నాయకులు ఉప్పుల శివ, మహేష్, సాయిరాం, రవి, శివలతో పాటు అశోక్, చరణ్, అరుణ్,ఉమేష్ పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో ఆయుష్ యోగ ఇన్‌స్ట్రక్టర్ల భర్తీ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయబడినదని జిల్లా ఆయుష్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, జిల్లా ఇన్చార్జి డాక్టర్ సంధ్య లు బుధవారం తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను **https://ayush.telangana.gov.in** వెబ్‌సైట్‌లో చూడొచ్చునని, ములుగు జిల్లా వివరాలు ములుగు జిల్లాలో గల నాలుగు ఆయుష్ ఆస్పత్రులలో యోగా సెంటర్లను ఆయుష్ డిపార్ట్మెంట్ నెలకొల్పిందన్నారు. అవి నరసాపురం, ఎటునాగారం, తాడ్వాయి, చుంచుపల్లి. ఈ గ్రామాలలో ఇప్పటికే యోగా షెడ్లు నిర్మించడం జరిగినదనీ,ప్రతి సెంటరుకుగాను ఒక పురుష, స్త్రీ ఇన్స్ట్రక్టర్ను నియమించడం జరుగుతుందన్నారు. వారు ఉదయం ,సాయంత్రం యోగా తరగతులు నిర్వహించవలసి ఉంటుందన్నారు.

విద్యార్హతలు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ చదివి ఉండాలనీ, యోగా సర్టిఫికెట్ కోర్స్ చేసి ఉండాలనీ, ప్రథమ ప్రాధాన్యత సెంటర్కు దగ్గరగా ఉన్న వారికి ఇవ్వబడుననీ తెలిపారు.ఈ పోస్టులను కేవలం విద్యా అర్హతలు, ఇంటర్వ్యూ ఆధారంగా భర్తీ చేస్తారనీ,ఈనెల 27న వరంగల్ లో వాకింన్ ఇంటర్వ్యూలు నిర్వహించబడుననీ,జిల్లా వ్యాప్తంగా అర్హులైన పురుష, మహిళ యోగ ఇన్స్ట్రక్టర్లకు ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు వరంగల్ లోని రైల్వే స్టేషన్ ముందుగల ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో ఆయుష్ కమిషనర్, ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు, అర్హులైన యోగ ఇన్స్ట్రక్టర్లు వారి సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కాగలరనీ తెలిపారు.

దసరా ఉత్సవ నూతన కమిటీ అధ్యక్షులుగా గంధ్రకోట కుమార్

నవతెలంగాణ-ములుగు



అక్టోబర్ 12 దసరా పండుగ ను పురస్కరించుకొని బుధవారం ములుగు బొడ్రాయి ప్రాంగణంలో రావణాసురవధ కార్యక్రమం ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గత 22 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవానికి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా గంధ్రకోట కుమార్ నీ ఎన్నుకునీ కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటీకి రూ.10 వేల శాశ్వత విరాళం ను కుమార్ చెక్కు ద్వారా ఉత్సవ కమిటీకి అందించారు. ఇందులో ఉపాధ్యక్షులుగా రాసమల్ల శివాజీ, ఓడ రాజు, గాదం దేవేందర్, గుండె వేణ రమేష్, అనుముల సురేష్, ఎలుకతుర్తి శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా గందె రాజు, కార్యదర్శిగా నూనె శ్రీనాథ్, సింగనవే న మొండయ్య యాదవ్,గంధ్రత్ ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా రాయించు నాగరాజు, బైకాని రాజశేఖర్ కన్వీనర్ గా కుమార్ పాడియా, కోశాధికారిగా మాదరి జనార్ధన్, సహకోశాధికారిగా పాడియా చంటి, పబ్లిసిటీ ఇంచార్జ్ గా భూమా నరేష్, మేడుదుల మమన్, సంఘ రంజిత్, గుగ్గిళ్ళ సజన్, తమ్మిశెట్టి అరుణ్, జర్పుల పవన్, పోరిక సాయిరాంనాయక్, ఓలెపు అర్జున్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రధాన జాతరకు ఉపయోగపడేలా పనులు చేయాలి : మంత్రి సీతక్క

మినీ మేడారం జాతరను విజయవంతం చేయండి

నూతన పనులను నాణ్యతతో చేయాలి

మిగిలిన పెండింగ్ బిల్లును వెంటనే చెల్లిస్తాం

నవతెలంగాణ-ములుగు



వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మినీ జాతర పనులు మహా జాతరకు ఉపయోగపడేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శబరీష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి రానున్న మినీ మేడారం జాతరపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ ఆయా పనులు శాశ్వతంగా ఉండకపోవడం వల్ల మరల అవే పనులు చేపట్ట వలసివస్తున్నదని ఇప్పటినుండి చేపట్టే పనులు దీర్ఘకాలంగా ఉండే విధంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం స్వర్స్ పథకాన్ని ప్రవేశపెట్టిన దశ్య జాతరకు నిధులు వచ్చే అవకాశం ఉందని, జాతరకు విడుదలయ్యే నిధులతో గద్దెల చుట్టూ ఫ్లోరింగ్ చేయడంతో పాటు నిత్యం మంచినీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర సమయంలో కోట్లాదిమంది భక్తులు రావడమే కాకుండా సెలవు దినాల్లో సైతం వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి మేడారం చేరుకుంటున్నారని, వారికి సైతం వసతులు కల్పించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని అన్నారు. గతంలో జాతరలో పనిచేసిన అధికారుల సూచనలు సలహాలను జిల్లాలో బాధ్యతలు చేపట్టిన కొత్త అధికారులు తీసుకోవాలని, తాను మంత్రి అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యేగా జాతర అదనపు నిధులు తేవడానికి కషి చేస్తానని అన్నారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన పక్షంలో ములుగు జిల్లాలో జిల్లా అధికారులను భక్తులు ఎన్నటికీ మర్చిపోలేరని, ములుగు జిల్లాకు డైనమిక్ కలెక్టర్ రావడం జిల్లా ప్రజల అదష్టమని హర్షం వ్యక్తం చేశారు.

2024 లో జరిగిన మహా జాతర సందర్భంగా చేపట్టిన పనులకు నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడానికి చర్యలు తీసుకుంటానని, మేడారంలో చేపట్టే పనులు శాశ్వతంగా ఉండే విధంగా అన్ని శాఖల అధికారులు చొరువ చూపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జీ, సంపత్ రావు (ఇన్చార్జి), ఎండోమెంట్ ఈ ఓ రాజేందర్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య,పీఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్ డబ్లు , విద్యుత్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శనలో ఎస్సార్ యూనివర్శిటీ విద్యార్థులు

నవతెలంగాణ-ధర్మసాగర్



గ్రామీణ వ్యవసాయ పనుల అనుభవాలను కండ్లకు కట్టినట్టుగా చూపించి తెలిపిన ఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు. బుధవారం మండలంలోని ఎలుకూరుర్తి గ్రామంలోని రైతు వేదికలలో గ్రామీణ వ్యవసాయ పనుల అనుభవ కార్యక్రమంలో భాగంగా, ఎస్సార్ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు సహాయక గ్రామ మూల్యాంకనంను కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు,ముప్పారం గ్రామస్తులతో కలిసి వారి సమస్యలు, వనరులు, అవసరాలను విశ్లేషించారు. పిఆర్ఏలో భాగంగా గ్రామ పటాలు రూపొందించడం, వారి ఆర్థిక పరిస్థితులపై చర్చలు జరగడం, వివిధ వనరుల వినియోగం వంటి అంశాలపై అధ్యయనం చేశారు. ఈ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి, గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరించారు. వారు విద్యార్థుల కషిని ప్రశంసించి, వారి నిబద్ధతను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ జీ. భూపాల రాజ్, వ్యవసాయ ఫ్యాకల్టీ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిఆర్ఏ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పాల్గొన్న విద్యార్థులు డి.శివాని, వి.వర్ష, బి. ప్రియ, ఎస్.శివాని, టి.శ్రీవల్లి, వి.వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

రాశి స్విఫ్ట్ మెగా పత్తి ప్రదర్శన క్షేత్రం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రాశి సీడ్స్ నూతన పత్తి రకం రాశి స్విఫ్ట్ బిజి 2 ఫీల్డ్ జిలుగుల గ్రామంలో, గూటం భగవాన్ రెడ్డి అనే రైతు చేనులో పత్తి మెగా ఫీల్డ్ డే ప్రదక్షణ కేంద్రాన్ని రాశి సీడ్స్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. రాశి స్విఫ్ట్ఎక్కువ కాలంలో ఎక్కువ దిగుబడించే హైబ్రిడ్ మరియు రసం పీల్చుపురుగులను పచ్చ దోమ తెల్ల దోమ తామర పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుంది. మరియు పత్తి తీత సులభం ప్రస్తుత కాలంలో, తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ రాశి స్విఫ్ట్ అని కంపెనీ ప్రదీప్ కుమార్, వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్, గడ్డి శ్రీనివాస్, పెంచికలపేట జీలుగుల గ్రామాలకు చెందిన సుమారు సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

డెంగీవ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కీటక జనిత వ్యాధులు, డెంగీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్యూఓ డాక్టర్ వై.శేషయ్య సూచించారు. చిల్పూర్ మండలం మల్కాపూర్‌లో 56 డెంగీ జ్వర పీడితుల ఇంటింటి సర్వే చేపట్టారు. రోగులను పరిశీలించి, తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సంబధిత అధికారుల సమన్వయంతో దోమల మందు స్ప్రే చేయించారు. డెంగీ, మలేరియా వ్యాధుల బారినపడకుండా వ్యక్తిగత పరిసర శుభ్రతలు తప్పక పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుషాలి, సీహెచ్ఓ వెంకటస్వామి, సూపర్ వైజర్ విజయ పాల్గొన్నారు.

కొమ్మూరిపై ఆరోపణలు చేస్తే ఊరుకోం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై కొంతమంది కావాలని వాస్తవ విరుద్ధమైన ఆరోపణలు చేస్తూ పబ్బం కడుక్కోవాలని చూస్తున్నారని, కొమ్మూరిపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని జనగామ కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ బుధవారం నిర్వహించిన సమావేశంలో తీర్మానించారు. జనగామ ప్రాంతంలో 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి కారణం అవుతున్న సీనియర్ నాయకులు గ్రూప్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీనియర్ నాయకులుగా చెప్పుకుంటున్న వారిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో జరిగిన శాసనసభ, ఎమ్మెల్సీ, ఎంపీ ఎలక్షన్లలో అపోజిషన్ పార్టీకి వత్తాసు పలికి కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి సదరు సీనియర్ నాయకులే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వము చేపడుతున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికలలో పార్టీని గెలిపించేందుకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నేతత్వంలో ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, సంజీవరెడ్డి, ప్రవీణ్, మల్లేశం, మల్లారెడ్డి, ఉపేందర్, విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, మజ్జు, వెంకటేష్, యుగేందర్, స్టాలిన్, గిరిబాబు తదితర 30 వార్డుల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

జనగామ కాంగ్రెస్‌లో సుపారి మర్డర్ ప్లాన్ కలకలం

కొమ్మూరిపై సీనియర్ నాయకుల ఆరోపణ

పోలీసులకు ఫిర్యాదు.... కేసు నమోదు

రివర్స్‌గా మారిన శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలు

నవతెలంగాణ-జనగామ/ జనగామ కలెక్టరేట్

జనగామ కాంగ్రెస్‌లో సుపారి మర్డర్ ప్లాన్‌కలకలం రేపుతుంది.. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచ రాములును సుపారి ఇచ్చి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి ప్రతాపరెడ్డి మర్డర్ చేయించేందుకు కుట్ర చేశాడని ఆరోపణలు కలకలం రేపుతుంది. గెస్ట్ హౌస్ లో జనగామ సీనియర్ నాయకులు వేమల్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల సుధాకర్, కంచరాములతో కూర్చొని కొమ్మూరి ప్రతాపరెడ్డి అనుచరుడుగా చెప్పుకునే రావుల శ్రీనివాస్ అనే కాంగ్రెస్ నాయకుడు మాట్లాడిన మాటలు ఇందుకు కారణం అవుతున్నట్లుగా తెలుస్తుంది. ఈ వివాదం పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. అలాగే మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ప్రతాపరెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు కి ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తుంది. గత శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నుండి కొమ్మూరి ప్రతాపరెడ్డికి జనగామ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ల వ్యతిరేకత తప్పడం లేదు. చాలాసార్లు బహిరంగంగానే దూషణలకు దిగిన పరిస్థితి ఉంది. ఇది కాస్త గత వారం రోజులుగా తీవ్ర స్థాయికి చేరుకుందని చెప్పవచ్చు.

సుఫారి కుట్ర రచ్చ......

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచర్ రాములను హత్య చేసేందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి హత్య చేసేందుకు రూ 25 లక్షలు ఇచ్చి డీలు కుదుర్చుకున్నట్లు కంచి రాములు ఆరోపిస్తున్నారు. ఈ విషయం గత కొద్ది రోజుల క్రితం కొమ్మూరు ప్రతాపరెడ్డి అనుచరుడుగా చెప్పుకునే రావుల శ్రీనివాస్ రెడ్డి గెస్ట్ హౌస్ లో మాట్లాడిన వీడియో ముచ్చట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. గెస్ట్ హౌస్ లో తనతోపాటు జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల సుధాకర్ ల సమక్షంలో సుపారి మర్డర్ విషయం రావుల శ్రీనివాస్ రెడ్డి ప్రస్తావించినట్లు కంజరాములు చెప్తున్నాడు. గెస్ట్ హౌస్ లోపట మాట్లాడిన ఈ విషయాన్ని కంచరములు సోషల్ మీడియాలో వైరల్ చేసినట్లుగా తెలుస్తుంది. ఈ విషయం చిలికి చిలికి గాలివానగా మారింది.

కొమ్మూరిపై డీసీపీకి ఫిర్యాదు....

తనపై సుపరిచి హత్యకు కుట్ట చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచరాములు కుమ్మరి ప్రతాప్ రెడ్డి పై జనగామ డిసిపి కి ఫిర్యాదు

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములును హతమార్చేందుకు నియోజకవర్గంలోని బచ్చన్నపేట ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తికి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి 25 లక్షల సుఫారీ ఇచ్చినట్లు మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు తదితర అసంతప్త నేతలు సదరు శ్రీనివాస్ రెడ్డితో కలిసి సోమవారం జనగామ డిసిపికి చేసిన ఫిర్యాదు తో జనగామ కాంగ్రెస్ లో వైరుధ్యాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.ఒకరి పైన ఒకరు ప్రెస్ మీట్ లు, సోషల్ మీడియాలో తీవ్ర ఆరోపణలు దుమారాలురేగాయి.

సుఫారి మర్డర్ ప్లాన్ ఆరోపణల సీన్ రివర్స్....


సుపారి ఇచ్చి కుమ్మరి ప్రతాపరెడ్డి తనను హత్య చేసేందుకు కుట్రలు చేశారని ఆరోపణల సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. 24 గంటలు కూడా గడవకముందే సదరు శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి తనకు ఎలాంటి పాపం తెలియదని, ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, కంచె రాములు తదితరులు జనగామలోని ఆర్ అండ్ బి అతిథి గహంలో తనను బంధించి బలవంతంగా చెప్పించారంటూ రూట్ మార్చాడు. ఈ విషయంపై ఏకంగా జనగామ పోలీస్ స్టేషన్లో శ్రీనివాసరెడ్డి సదరు సీనియర్ నాయకులపై ఫిర్యాదు కూడా చేశాడు. దీంతో జనగామ కాంగ్రెస్ లో గందరగోళంగా మారింది.అసలు ఏం జరుగుతుందో అర్థం కాకుండా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తలలు పట్టుకుంటున్నట్లుగా తెలుస్తుంది.

రెండు వర్గాల మధ్య ఆరని కుంపటి....

గత కొద్ది రోజులుగా కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల్లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వం పట్ల అసంతప్తి ఉన్నా అది నివురువుగప్పిన నిప్పులా ఉంటూ వచ్చింది. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందారు. పక్కనే ఉన్న భువనగిరి యాదాద్రి జిల్లా ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ కావడంతో జనగామ జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం పాల్గొంటున్నారు. దీంతో కొమ్మూరి నాయకత్వం పట్ల అసంతప్తిగా ఉన్న నేతలకు ప్రత్యామ్నాయం దొరికినట్లైంది. దీనికి తోడుగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అనుచరులుగా ఉంటూ వస్తున్నారని ఆరోపణలు సీనియర్ నాయకులకు ఉంది. దీంతో కొమ్మూరు ప్రతాప్‌రెడ్డివర్గంకి ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ ఎమ్మెల్యే వర్గానికి మధ్య వర్గ పోరు తీవ్రస్థాయికి చేరుకుంది.ఇప్పటికైనా జనగామ కాంగ్రెస్ పార్టీ వ్యవ వ్యవహారాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చక్కదిద్దాలని కోరుకుంటున్నారు.

దేశ రాజకీయాల్లో ఏబీ బర్ధన్ దిక్సూచి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



బహుముఖ ప్రజ్ఞాశాలి రాజకీయ నిర్దేశకుడు సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్వాతంత్ర సమరయోధుడు ఏబి భర్ధన్ ఆశయ సిద్ధికోసం ఉద్యమిద్దాం సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతిలు పిలుపునిచ్చారు. బుధవారం 100 ఏళ్ల జయంతి ఉత్సవాలు సీపీఐ హన్మకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూ లమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థుల సమస్యలపై ప్రజ సమస్యలపై, భూ సంస్కరణ అమలు చేయాలని నినదించిన మహానేత ఏబీబర్ధన్ అన్నారు. కులమతాలకతీతంగా మతోన్మాదనికి వ్యతిరేకంగా ప్రజలు శాంతితో జీవించాలని దేశవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహించి తన జీవితం ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన మహనీయులు వామపక్ష మేధావి బర్ధన్ అని కొనియాడారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మతోన్మాద నికి వ్యతిరేకంగాప్రజాస్వామ్య పరిరక్షణ కు ఉద్యమించడమే బర్ధన్ కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదిరి శ్రీనివాస్, , ఎష బోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాలోత్ శంకర్, రాజేందర్, అశోక్, పూర్ణచందర్, శివ పాల్గొన్నారు.

ఏబీబర్ధన్ ఆశయాలను కొనసాగించాలి

భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకులు కామ్రేడ్ ఏబీ బర్ధన్ ఆశయాలను కొనసాగించాలని సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్ అన్నారు. కామ్రేడ్ ఎబి బర్ధన్ శత జయంతి సందర్భంగా బుధవారం హనుమాన్‌నగర్‌లోని ఎల్. వెంకట్రామయ్య నగర్ లో బర్ధన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిరబో యిన సదానందం, దావ వీరయ్య, ఎ.శ్రీలత, ప్రభాకర్, రాజేష్, లలిత, రజిత, రమ,ఆసియా, రమేష్, సతీష్, అజయ్, రాజు, జి.రాజు, బగవాన్ పాల్గొన్నారు.

ఎంఈఓగా రేగ కేశవరావు బాధ్యతలు స్వీకరణ




నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వా యి మండల విద్యాశాఖ అధికా రిగా రేగ కేశవరావు బుధవా రం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలకు సీనియర్ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల కు ఎంఈవోలు గా అవకాశా లు కల్పిస్తూ విద్యాశాఖ ఉత్తర్వు లు జారీ చేసింది. అందులో భాగంగా సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన రేగ కేశవరావు నూతన మండల విద్యాశాఖ అధికారిగా ప్రధా నోపాధ్యాయుల ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. మొదట ఉపాధ్యాయులు, విద్యార్థులు మేల తాళాలతో వారిని విద్య శాఖ భవనానికి తీసుకువచ్చి స్వాగతం పలికారు. శాలువాలు కప్పి, బోకే అందించి నూతన ఎంఈఓ కు ఘనంగా స్వాగతం పలికి, సత్కరించారు.

ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయులుగా, తదుపరి ఎంఈఓగా రావడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో విద్యా పరంగా మండలాన్ని ప్రథమస్థానంలో వచ్చేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి శంకర్, చంద్రారెడ్డి, శ్రావంత్, తోలెం లక్ష్మయ్య, వసంతరావు, మంకిడి స్వామి, ఎల్ వనిత, బి రజిత, కె రేణుక, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ నీలం బాబు, కంప్యూటర్ ఆపరేటర్ కోయిల సారయ్య, పిఆర్పీలు కళ్యాణి, రవి, నరేష్, మెసెంజర్ రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానంను విజయవంతం చేయండి


నవతెలంగాణ-గోవిందరావుపేట



ఈనెల 27న హైదరాబాదులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మా న కార్యక్రమం నకు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి సూచనల మేరకు మండలంలోని ఉద్యమకారులంతా హాజరు కావాల్సిందిగా బుధవారం మండల అధ్యక్షుడు మేడిదల వెంకన్న కోరారు. ఈ సందర్భంగా మేడుదల వెంకన్న మాట్లాడుతూ మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాం హాజరవుతున్నారని తెలంగాణ ఉద్యమకారులు విజయవంతం చేయవలసిందిగా కోరారు.

కొమురం భీం విగ్రహావిష్కరణ సభకు హాజరు కావాలి

నవతెలంగాణ-ములుగు



అక్టోబర్ 9న ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఆదివాసీ పోరాట యోధులు కుమరం భీమ్ వర్ధంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కొమరం భీమ్ భీం విగ్రహ ఆవిష్కరణ సభకు హాజరుకావాలని మంత్రి దనసరి అనసూయ సీతక్క కి, కలెక్టర్, ఎస్పీ లను ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ప్రతినిధులు తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ పొడెం రత్నం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింత కష్ణ, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోటి రవి, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి వట్టం జనార్ధన్, చందా మహేష్, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంకిడి రవి,అన్నవరం రవికాంత్, ఏటూరునాగారం మండల నాయకులు ఇరుప హనుమాన్ కోరారు.

మండల విద్యాశాఖ అధికారిగా నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి మండల విద్యాశాఖ అధికారిగా మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన వావిలాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య ను నియమిస్తూ బుధవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్ తెలిపారు. ప్రస్తుతం విద్యా శాఖలో నోడల్ అధికారిగా పనిచేస్తున్న నర్సయ్యను పూర్తిస్థాయి బాధ్యతలతో విద్యాశాఖ అధికారిగా నియమించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, పూర్తిస్థాయి విద్యాశాఖ అధికారులను నియమించిందని తెలిపారు.